

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 సెప్టెంబర్ 2024 14పేజీలు


# నాయకులు కావలెను...



- స్తబ్దుగా మండల రాజకీయం
- కొత్త తరం కోసం ప్రజల చూపు
- సీనియర్‌లే అడ్డంకని భావిస్తున్న కార్యకర్తలు
- సమర్థులు లేక పక్క పార్టీలవైపు పక్క చూపులు
- అన్ని పార్టీల్లోనూ కనిపిస్తున్న అసహనం

**సూర్య ఎల్లారెడ్డిపేట**

ప్రజా సమస్యలను పరిష్కరించుకునేందుకు స్వతహాగా చొరవ తీసుకునే నాయకులు కరువై పైరవీలకు అలవాటు పడిన నేతల వద్దకే వెల్లాల్సిన దుస్థితి నెలకొన్నదని తమకు నాయకులు కావలేనని అనుచరులు కాదని ప్రజలు భావిస్తున్న తరుణంలో మండల రాజకీయంలో స్తబ్దత నెలకొన్నది. ప్రజలు తమ సమస్యలు చేపుకునేందుకు ఎవరి వద్దకు వెల్లాలనే మీమాంస ఎదురవుతున్నది. గత పదేళ్లుగా గ్రామాల్లో కొందరు నాయకుల వద్దకు వెళ్లి  అధికారుల వద్ద తమ పనులు చేయించు కునేందుకు అలవాటు పడిన ప్రజలు అదే తీరున అదే లీడర్ల వద్దకు వెలుతుండటం  సహజమైపోయింది. దీంతో అధికారులు సైతం నేరుగా ఫలానా నాయకుడితో చెప్పించాలని ఓపెన్ గా చెపుతున్నారు . దీంతో కొందరు వెలుతున్నారు. మరికొందరు సదరు నాయకుల వద్దకు వెళ్లేందుకు సుముఖంగా లేకపోవడంతో ప్రజల విశ్వాసం పొందేందుకు నమ్మకమైన లీడర్లను తమ పార్టీలో చేర్చుకోవడం లాంటి కార్యక్రమాలు చేస్తుండటం విమర్శలకు తావిస్తున్నది.

### సీనియార్టీ ముసుగులో సమర్థులకు ఇవ్వని గుర్తింపు.....

ఒక పార్టీ అనేది లేకుండా అన్ని పార్టీల్లో సీనియర్లు, జూనియర్లు, అంటూ వివక్షపూరిత రాజకీయాలు సమర్థులకు బంగపాటుగా మారాయి. సమర్థుడైన నాయకుడు ఎదిగితే ప్రజలకు మేలు జరుగుతుందనే భావన వదిలి అస్తమానం తమకు అనుచరుడిగా ఉన్నాడా లేదా అనే దాన్ని చూసుకొని అసమర్థులు, ఆర్థికంగా ఉన్న వాల్లను అందాలమెక్కించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వారు అవకాశ వాదులుగా మారి పార్టీలు మారుతుండటంతో నాలుక కరుచుకునే పరిస్థితి ఎదురవుతున్నది. పార్టీకి కరుడ గట్టిన (మిగతా 2లో)

## ఎల్లంపల్లి కి పోటెత్తిన వరదనీరు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుండి పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలంలోని శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువున ఉన్న కడెం ప్రాజెక్టు, ఇతర వాగుల నుండి వరద నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుకోగా సోమవారం అధికారులు 30 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో (మిగతా 2లో)



గోదావరి నది వద్ద వరద ఉధృతి



ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద గేట్లు ఎత్తడంతో దిగువకు పోటెత్తిన వరద నీరు

## పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలి 2లో
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



## ఉగ్రరూపం దాల్చిన నర్మాల ఎగువ మానేరు జలాశయం...!

2లో

**సూర్య గంభీరావుపేట**




సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కంది రఘు

సెల్ నం. 9542111529, 7396209142, కరీంనగర్

# నాయకులు కావలెను....

(మొదటి పేజి తరువాయి)

కార్యకర్తగా, సిద్ధాంతాలను వదిలి పెట్టకుండా నిజాయితీగా పనిచేసే నిరంతర శ్రామికుడిని వదిలి ఎన్నికలు రాగానే డబ్బున్న వారికే అవకాశాలిస్తుండటంతో రూట్ లెవల్లో ఎదుగుతున్న నాయకుల అవకాశాలకు సమాధి చేస్తుండటంతో తాము నమ్ముకున్న పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉండా అని అనుమానించే పరిస్థితులు వస్తున్నాయి.

**స్థానిక సంస్థలకు సమర్థులెవరు....**

రానున్న సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో అంచనా రిజర్వేషన్ లో సమర్ధుడేవరని లెక్కలేసుకుంటూ తమ పార్టీలో అటువంటి సమర్థులున్నారా అని ఆరాతీసి ఇప్పటినుంచి ఇతర పార్టీ నుంచి వచ్చే డబ్బున్న నాయకుల కోసం ఎదురుచూస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఏండ్ల నుంచి కష్టపడ్డ కార్యకర్తలు తాము ఇప్పటివరకు ఎవరిని వ్యతిరేకించి పనిచేశామో వారిని తమకు తెలియకుండా పార్టీలో చేర్చుకోవడం, వారికి అవకాశాలపై హామీలుస్తుండడాన్ని బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారు.

**కొత్త తరం కోసం ప్రజల చూపు.....**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త తరం నాయకుల వైపు ప్రజలు దృష్టి పెడుతున్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాము ఎన్నుకున్న నాయకుడు తమకు పనిచేయాలని మరొకరి ఆదేశాలతో పనిచేసే నాయకుడైతే ఇబ్బందులు ఎదురవుతాయనే భావన ప్రజల్లోంచి వ్యక్తం అవడం కోసమెరుపు. ఆ దిశగా పార్టీలు ఆలోచించి డబ్బే ప్రదానం కాకుండా ప్రజల కోసం తపించే చదువుకున్న సమర్థులకు అవకాశాలిస్తే ప్రజలకు మేలు చేసినట్లవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# ఉగ్రరూపం దాల్చిన నర్మాల ఎగువ మానేరు జలాశయం...!

**- జలాశయాన్ని చూడడానికి సందర్శకుల నిషేధం... - అధికారుల సూచనలు పాటించాలి.**

**- ఎగువ మానేరును సందర్శించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య గంభీరావుపేట**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అధికారుల సూచనలు తప్పకుండా పాటిస్తూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.గంభీరావుపేట మండలం లింగన్నపేట బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు జలాశయాన్నీ కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో సందర్శకులను లోనికి అనుమతించవద్దని కలెక్టర్



ఆదేశించారు.జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాగు పరివాహక ప్రాంతాల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ రాజేందర్ సీఐ శ్రీనివాస్ ఎస్సై బి రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.నెల రోజుల పాటు నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు



తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించే ప్రదర్శనలు, సమావేశాలు, ర్యాలీలు, మేళా వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు గ్రామైక్య సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పోషణ్ మహాలో పాలుపంచుకోవాలని అన్నారు. అన్నప్రాసన, సీమంతం, వంటల పోటీలు, ఆటలు, కథ నాటకం, బేబీ షో వంటి కార్యక్రమాల ద్వారా పోషకాహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో నిర్వహిస్తున్న శుక్రవారం సభలోను పోషన్ మహా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. శుక్రవారం సభ నిర్వహణకు గ్రామాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని ఎంపీడీవోలకు సూచించారు. అనంతరం పోషణ మహోత్సవం ప్రతిజ్ఞ చేసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత మెప్మా పిడి స్వరూపారాణి, అడిషనల్ డిఆర్డిఒ సునీత, డిటిడిఒ జనార్దన్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మంథనిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, మంథని**

జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలోని గౌతమేశ్వర ఆలయ పరిసరాలను, ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట ్లాడుతూ, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కార ణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారిందని , సాయంత్రం నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కూడా నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నందున, మంథని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్



సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడ ుదల చేసే నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు, ముంపు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ ఆకస్మికంగా భారీ వరదలు ఒకేసారి వచ్చే నేప థ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బొక్కల వాగు ఉధృతంగా ప్రవహిస్తోందని , జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధి కారులు సమన్వయంతో పనిచేయాలని కలె క్టర్ తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ , మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, తహసిల్దార్ రాజయ్య , మున్సిపల్ కమిషనర్ మల్లి కార్జున స్వామి , నీటిపారుదల శాఖ డి ఈ రమేష్ బాబు, మంథని సీఐ బి రాజు గౌడ్, ఎస్సై డి రమే ష్, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వికె రవి, విజయలక్ష్మి పాపారావు, చొప్పకట్ల హను మంతు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,పోలీసు సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి కి పోటెత్తిన వరదనీరు..

(మొదటి పేజి తరువాయి)

నీటి నిల్వ సామర్థ్యం 20 టీఎంసీలు కాగా సోమవారం 18 టీఎంసీలకు చేరుకుంది. దీంతో ప్రాజెక్ట్ 62 గేట్లలోని 30 గేట్లను ఎత్తి గోదావరి నదిలోకి నీటిని విడుదల చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటి ఇన్ ఫ్లో 5,8275 క్యూసెక్కులు,ఔట్ ఫ్లో 5,00,581గా ఉంది. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గోదావరి నదిలోకి భారీగా నీళ్లు వచ్చి చేరుతుండడంతో గోదావరి నిండుకుండలా మారింది. దీంతో అధికారులు ప్రజలను, మత్స్యకారులను నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశారు.



# వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**- అధికారుల సూచన కానుగుణంగా వుండాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు**

**సూర్య.ఇల్లంతకుంట**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు అన్నారు.సోమవారం మండలం లోని నర్సక్కపేట, జవారిపేట గ్రామాల మధ్య వున్న బిక్క వాగు లో వరద ఉధృతిని, తెగిపోయిన రోడ్డును,అదే విధంగా జవారిపేట గన్నేరువరం కు వెళ్లే దారిలో గల జాఫత్ ఖాన్ ఓర్రేను,కందికట్కూరు గ్రామంలో లోలెవల్ వంతెన లను పరిశీలించారు. బిక్క వాగులో పూర్తి స్థాయిలో నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జవారిపేట జీపీ వద్ద ఉన్న ఇండ్ల వద్ద నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ని అదేశించారు. జవారిపేట గ్రామస్థులు బస్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ద్రుష్టికి తీసుకుపోగా ఆర్ టి సి ఆర్ఎం తో కలెక్టర్ చరవాణి లో మాట్లాడుతూ జవారిపేట గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.వర్షాలు కురుస్తున్న సమయం రైతులు, మత్స్య కారులు చేపల వేటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. సిరిసిల్ల ఆర్డీవో రమే ష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్ ఎం ఏ ఫారూఖ్,ఎంపీడీఓ శశికళ పాల్గొన్నారు.

# ఆర్జీ-2 ఏరియాలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి

**-జిఎం ఎల్.వి.సూర్యనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ :**




సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో 92 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందని జీఎం ఎల్.వి. సూర్యనారాయణ తెలిపారు. 8వ కాలనీ లోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగస్టు మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను తెలియజేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు మాసానికి సంబంధించి లక్ష్యాలలో 4,78,400 టన్నులకు గాను 4,40,010 టన్నులు 92 శాతంతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5 నెలల కాలంలో 27,11,300 టన్నులకు గాను 34,04,412 టన్నులు 126 శాతంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. ఓవర్ బర్డన్ తొలగింపు లక్ష్యాలలో 42,84,000 క్యూబిక్ మీటర్లకు గాను 27,15,747 క్యూబిక్ మీటర్లతో 63 శాతంగా సాధించినట్లు తెలిపారు. అధిక వర్షాల కారణంగా ఓవర్ బర్డన్ తొలగింపులో వెనుకబడిన రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలు సాధించడానికి అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆర్జీ-2 ఏరియాను అన్నీ రంగాల్లో ముందుంచడానికి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి అధికారులు, ఉద్యోగులు మరియు యూనియన్ నాయకులు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) %ద% అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డివైఎస్ఇ (ఐఈ) రాజన్న, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్ మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు నిర్వహించాలి

**- ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య, హుజురాబాద్**

ఆది దేవుడైన వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పవిత్ర భావంతో తొమ్మిది రోజుల పాటు జరుపుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వహకులు భక్తిశ్రద్ధలతో పవిత్ర కార్యంగా భావించి నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని, డీజే లకు, పెద్ద స్పీకర్లకు అనుమతులు లేవని అన్నారు. గత ఏడాది 854 గణేశ్ విగ్రహాలను ప్రతిష్టించారని, ఈ ఏడాది ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు మండపాల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



మండపాల వద్ద ఏర్పాటు చేసే లైట్లకు సంబంధించి విద్యుత్ తీగలు సరిగా ఉండేలా చూసుకోవాలని, వర్షాకాలం కావడంతో ముఖ్యంగా విద్యుత్ విషయంలో సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సలహాలు తీసుకుంటూ జాగ్రత్తగా విద్యుత్ సరఫరా చూసుకోవాలని అన్నారు. ప్రతి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, రాత్రివేళ ఒకరు మండపం వద్ద కాపలా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదని, ఏదైనా సమస్య ఉన్న లేక సమా చారం కావాలన్నా వెంటనే పోలీస్ అధికా రులను సంప్రదించాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాట్సాప్ లో గ్రూపు ఏర్పాటు చేయనున్నామని, అందులో నిర్వాహకులతో పాటు అన్ని విభాగాల అధి కారులు ఉంటారని, ఏ సమస్య ఉన్న అందులో సమాచారం ఇస్తే వెంటనే అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద ఉండే యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు మాట్లా డుతూ... నిమజ్జనం సందర్భంగా పోలీసు అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని, డీజే లకు పెద్ద స్పీకర్లకు అనుమతి లేదన్నారు. డీజే లు పెడితే సీజ్ చేస్తామని అన్నారు. డివిజన్ లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాలను ప్రశాం తంగా జరుపుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఎమ్మార్వోలు కనకయ్య, రమేష్ బాబు, రాణి, లక్ష్మణ్, ఎంపీడీవోలు సునీత, కృష్ణ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు సల్వాది సమ్మయ్య, ఆయా జ్, ఎలక్ట్రిసిటీ ఏడి శ్రీనివాస్, ఏఈ లు శ్రీనివాస్ గౌడ్, వీరాచారి, హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి, రూరల్ సీఐ కిషోర్, ఎస్ఐలు యూనస్ అహ్మద్ అలీ, ఆరోగ్యం, రవి తో పాటు వివిధ విభాగాల అధి కారులు, గణేష్ మంటపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రజా నాయకుడు దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో వై యస్ ఆర్ చిత్ర పటానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా వై యస్ ఆర్ పెట్టిన పథకాల వల్ల కొన్ని లక్షల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని ఆరోగ్యశ్రీ, ఫీజ్ రియంబర్స్ మెంట్ రైతులకు ఉచిత విద్యుత్తు ఇలా ఎన్నో పథకాలు పెట్టిన ఘనత వై యస్ ఆర్ దే అని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,జీడి రమేష్,ఖమ్రొద్దీన్, ఎండి చాంద్,మ్యాకల నర్సయ్య,అస్తపురం రమేష్,షబానా మహమ్మద్, మహాలక్ష్మి, తిరుమల, హసీన,శిల్ప,షేహెన్న,మిరాజ్, అష్రాఫ్,కొట్టె ప్రభాకర్, జిలకర రమేష్, మాసుం ఖాన్,తమ్మిడి ఎజ్రా,శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల పై ఉచిత అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు,నిరుద్యోగులకు శుభవార్త కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలో 5 సెప్టెంబర్ 2024 రోజున పోటీ పరీక్షల సంచలనం,ప్రముఖ విద్యావేత్త విన్నర్స్ పబ్లికేషన్ అధినేత ప్రసన్న హరికృష్ణ హాజరై పోటీ పరీక్షల అభ్యర్థులకు పరీక్షలలో విజయం సాధించుటకు అవసరమైన మెలకువలు తెలియజేస్తారు. అలాగే %+తీశీబజూ 2,3 ుజు,ఇూజ,ూ×ూజ% అభ్యర్థులకు విజేతలకు ఆన్లైన్ ద్వార ఉచితంగా కోర్సులు, హాజరైనా ప్రతి విద్యార్థికి ఒక కరెంట్ అఫైర్స్ బుక్ ఉచితంగా ఇవ్వనున్నారు. కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలిసిందిగా గ్రంథాలయ పాఠకులు సరిత తెలియజేశారు.

## విపత్తు అత్యవసర ఆర్థిక సహాయం అందచేత

**సూర్య, చొప్పదండి**



2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి చొప్పదండి మండల కేంద్రానికి చెందిన పిట్టల లక్ష్మీకి చెందిన పెంకు టిల్లు పాక్షికంగా కూలింది. స్థానికులు ఇచ్చిన సమాచారం తో తహసీల్దార్ అనిల్ కుమార్ ఇంటిని సందర్శించి విపత్తు అత్యవసర నిధి క్రింద ఆర్థిక సహాయం (రిలీఫ్)3200 రూపాయలు, 25 కేజీల బియ్యం బాధితురాలు కు అందచేశారు. కార్యక్రమము లో తహశీల్దార్ నవీన్ కుమార్,గిర్ధవర్ నాగరాజు, రేషన్ డీలర్ రాం మోహన్ పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ పనులకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి

**- ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి ఆదేశం**

**సూర్య తిమ్మాపూర్**



ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పది కోట్ల రూపా యలతో ఎస్సీ కాలనీల్లో పనులు పట్టాలని, ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందిం చిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం పూర్తి స్థాయిలో వెచ్చించి పనులు పూర్తి చేయాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడా నికి వీలుగా చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన అధికారు లను కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రసాద్, మంజుభార్గవి,ఏఈలు సురేందర్ రెడ్డి (తిమ్మాపూర్), వెంకన్న(మానకొండూర్), మల్లేశం (శంకరపట్నం), స్నేహజ్యోతి (గన్నేరువరం), సమ్మయ్య ( బెజ్జంకి), అజహర్ (ఇల్లంతకుంట) పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య - మానకొండూర్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు మానకొండూరు మండల కేంద్రంలో సోమవారం డిసిసి కార్యదర్శి గసిగంటి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గసికంటి సంపత్ మాట్లాడుతూ పేదల పెన్నిధి, సంక్షేమ పథకాల ప్రదాత, 108 అంబులెన్స్ ను మొదలుపెట్టి పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా ఉన్న మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు .ఆ మహా నాయకుడు ఇప్పుడు భౌతికంగా దూరమైన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అడుగుజాడల్లో నడిచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేర్చే వరకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వరహాల చారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల మహేందర్, మొదుంపల్లి సాగర్, మమ్మద్ సిరాజ్ ఉద్దీన్, బాలయ్య, దుర్గయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాపై నిత్యం పర్యవేక్షణ

**- సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్**

**సూర్య కరీంనగర్ టౌన్**

బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా రాష్ట్రములో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో టిజి ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కు నియమించిన నోడల్ ఆఫీసర్ రాజు చౌహాన్ విద్యుత్ సరఫరా పై నిత్యం పర్యవేక్షణ చేస్తూ క్షేత స్థాయిలో సంబంధిత సిబ్బంది , అధికారులతో సమన్వయము చేసుకుంటూ విద్యుత్ పున్నరుద్ధరణ పనులు వేగవంతం చేస్తున్నారని సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు . చెట్లు విరిగి స్థంబాల పై పడటం తో 31 పోల్ లు , 03 ట్రాన్స్ఫర్మర్లు, ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయని అన్నారు. వరదల వల్ల నీట మునిగిన సబ్ స్టేషన్లు, పిడుగులు పడి దెబ్బతిన్న చోట మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ విద్యుత్తును సరఫరా అందిస్తున్నామని అన్నారు . బారి వర్షాలతో %=o%.18,65,000 నష్టం వాటిల్లిందని అన్నారు. విద్యుత్ సామాగ్రి సరిపడా అందుబాటులో ఉందని , 24/7 క్షేత స్థాయిలో విద్యుత్ సిబ్బంది , అధికారులు అందరు అందుబాటులో ఉన్నారని అన్నారు . ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ విద్యుత్ సరఫరా ను మానిటర్ చేస్తున్నామని తెలిపారు . ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే మా సిబ్బంది పున్నరుద్దరించేసేందుకు సిద్ధంగా ఉన్నారని , కుండపోతగా కురుస్తున్న వర్షంలో అర్ధరాత్రి అని సైతం లెక్కచేయకుండా క్షేత స్థాయిలో పనిచేసే మా సిబ్బంది విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే పున్నరుద్దరించారని ఈ సందర్భాంగా వారిని అభినందిస్తున్నామన్నారు . వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని , విద్యుత్ స్తంభాలు, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాద్దన్నారు . స్వీయ నియంత్రణ ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లో స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేప్పట్టరాదని కోరారు . విద్యుత్ అంతరాయం, మరే ఇతర సమస్యలు ఉన్న ఎడల వినియోగదారులు ఈ నెంబర్. 9440811444. లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912, 18004250028 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో డి ఈ చంద్రమౌళి ఏడీలు అంజయ్య ప్రదీప్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అభిమానూలు ఘనంగా నిర్వహించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రజా సేవ సమితి చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు దుర్గం చరణ్ తేజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వేట్లు పంచారు.పవన్ జన్మదిన వేడుకలు నిర్వహించి అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల అభిమానులు పాలుగోన్నారు.

## సైదాపూర్ లో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య సైదాపూర్**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ మాట్లాడుతూ జనం గుండెల్లో కొలువై ఉన్న మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎన్నికల్లో ఏనాడూ ఓటమి ఎరుగని నాయకుడు రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు లక్ష కోట్లు ఖర్చు అయిన కోటి ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యం కోసం పని అపర భగీరథుడు పెన్షన్ దారులకు ప్రతినెల 1వ తారీఖునే పెన్షన్ అందించడం వైఎస్ పాలనలోనే మొదలైంది పేద కుటుంబాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం సరికొత్త ప్రయోగం ఏ రంగాన్ని ఏ వర్గాన్ని నిర్లక్ష్యం చేయని సుపరీ పాలకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు చంద్రారెడ్డి,ఎర్రల శ్రీనివాస్,మండల కొమురయ్య, పిట్టల రాకేష్,గొల్లపెల్లి యాదగిరి,అంబాల ప్రేమ్ కుమార్,కాశివేణి రవీందర్,బొమ్మగాని రాజు,గడ్డం శేఖర్,మేకల రాజు, జంపాల రామకృష్ణ,అందే వెంకటేశ్వర్లు,కొత్త మహేందర్ రెడ్డి,గుంటి స్వామి, తాళ్లపల్లి రాజు,వేముల సాయికుమార్,బానోత్ తిరుపతి, బోనగిరి, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు

## -కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య -కోరుట్ల**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు అన్నారు. పట్టణములోని జువ్వాడి భవన్ లో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించారు .ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మహానేత పేదల పెన్నిధి పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. వారు నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసమే ఆలోచించే వారన్నారు. అలాంటి మహనీయుని కోల్పోవడం తెలుగు ప్రజలకు బాధాకరమైన విషయం అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు వారి పనితనంతో యావత్ భారతదేశం చూపు తనవైపు చూసేలా చేశారన్నారు. జనం కష్టసుఖాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో ప్రజల రైతుల కష్టాలను చూసి చలించిపోయారు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయితీగా నిబద్ధతతో కృషిచేసిన వ్యక్తి వైఎస్సార్ అన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారన్నారు. ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీపుత్రులకు ఫీజు రియంబర్స్మెంట్ వరం కల్పించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. నిరుపేద ముస్లిం యువతకు విద్యా ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం పండు టాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు తినే అన్నం మెతుకుల్లో ఆయన కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు, మహిళలు తమకు పునర్జన్మ ప్రసాదించిన రాజశేఖర్‌ని తలుచుకొని నేటికీ కన్నీరు పెడుతున్నారని నర్సింగరావు అన్నారు. దేశానికి వెన్నుముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ జలయజ్ఞం ఆరంభించారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అండగా నిలిచారు రైతు రుణాలు మాఫీ చేసి లక్షల రైతు కుటుంబాలు వెలుగులు నింపారు .పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 2004 మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైయస్సార్ రెండు రూపాయలకే కిలో బియ్యం రైతులకు ఉచిత విద్యుత్, 108 అంబులెన్స్ సర్వీస్, ట్రిపుల్ ఐటీల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు .ఇలా తన ప్రజా రంజక పాలనతో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం ,జిందం లక్ష్మీనారాయణ ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,పట్టణ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి ,శ్రీరాముల అమరేందర్, నేమూరి భూమయ్య,చిట్యాల లక్ష్మీనారాయణ,ఏ ఆర్ అక్బర్, సదుల వెంకటస్వామి, చిలివేరి విజయ్,తెడ్డు విజయ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు

**సూర్య మెట్‌పల్లి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఆయన పేద ప్రజల గుండె చప్పుడుగా మిగిలాడని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఆకుల లింగారెడ్డి, కౌన్సిలర్ యామ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, తుమ్మనపెల్లి రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ముఖిమ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య జగిత్యాల**



వరుసగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సారంగాపూర్ మండల తహసిల్దార్ రమేష్ అన్నారు. గత రెండు రోజుల కురుస్తున్న వర్షాలకు పోచంపేట మీదుగా నాగునూరు లచ్చుక్క పేట వెళ్లే ప్రధాన రహదారి కొట్టుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే మండలంలో ని రేచపల్లి గ్రామంలో ని ఉర చెరువును మండల తహసిల్దార్ రమేష్ పరిశీలించి వర్షాలు కురుస్తున్నందున మత్సకారులు చేపలకు వెళ్లకూడదని సూచించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులను గుంటలను తహసిల్దార్ రమేష్ పరిశీలించి తీవ్ర వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులను అప్రమత్తం చేశారు. అలాగే మేడారం తండకు పోయే రహదారిపై నీరు ప్రవహిస్తున్నందున తండాకు వెళ్లే కాలనీవాసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగిత్యాల జిల్లా ఆరెంజ్ జోన్ లో ఉన్నందున వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఆయన వెంట గిరిధర్లు భాస్కం రావు, కృష్ణ ,నాయకులు బేర మహేష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### - జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలం లోని లక్ష్మీదేవి పల్లి గ్రామం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మలేరియా డెంగ్యూ టెస్టులు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. తగు జాగ్రత్తలతోనే వ్యాధులు రాకుండా నిరోధించవచ్చునని అన్నారు. మురికి కాలువలో నీరు నిలవకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చునని పేర్కొన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే మండలంలోని పెంబట్ల కోనపూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని శివకుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సీనియర్ అధికారి కుద్దుస్సు,ఏఎన్ఎంలు సునీత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### బీర్పూర్ మండల పి.ఆర్.టి.యు

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో 2024-26 సంవత్సరానికి గాను పి.ఆర్.టి.యు టీ.ఎస్ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఇందులో మండల అధ్యక్షులుగా సంగ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగ కేశెట్టి నవీన్, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా పుప్పాల నరేష్, మండల కార్యదర్శి సంగెం శ్రీనివాస్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు భోగ నాగరాణి ఎన్నిక అయ్యారనీ ఎన్నికల అధికారి సంగ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కు గురించి తమ పోరాటం చేస్తామని ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉండేందుకు కృషి చేసామని తెలిపారు.ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనంద రావు, మండల ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## గోదావరి పరివాహన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని గోదావరి పరివాహన ప్రాంతాన్ని జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించినారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ నుండి నీరు వస్తున్నందున ఏ క్షణంలోనైనా గేట్లు ఎత్తే అవకాశం ఉందని కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. ప్రాజెక్టు 90% నిండుకుందని పై నుండి వస్తున్న ప్రవాహాన్ని బట్టి ఏ క్షణమైనా గోదావరి నదిలోకి గేట్లు ఎత్తే నీటిని వదిలే అవకాశం ఉన్నందున గోదావరి పరివాహక ప్రాంతమైన గ్రామాల ప్రజలు అటువైపు వెళ్ళకుండా జాగ్రత్తగా ఉండాలని పశువుల కాపరులు రైతులు చేపలు పట్టడానికి వెళ్లే వారు వెళ్లకూడదని ఆయా గ్రామాలు ప్రజలకు తెలియజేశారు. మండలంలోని కోమటి కొండాపూర్ ఎర్దండి సదర్ మాటు వివాహక ప్రాంతాన్ని కలెక్టర్ పర్యవేక్షించి ఆయా గ్రామాల ప్రజలకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ప్రసాదు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తుర్కకాశీనగర్ లో రేషన్ శాప్ ఏర్పాటు చేయండి

### - తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన హుస్సేన్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తుర్కకాశీనగర్‌లో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సోమవారం కొడిమ్యాల మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బడే రాజమణికి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అద్యక్షులు సయ్యద్ హుస్సేన్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామంలో రేషన్ షాప్ లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు.ప్రస్తుతం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నమిలికొండ గ్రామంలో ఉన్న రేషన్ షాప్ వద్ద సరుకులు తీసుకొని వస్తున్నాము దీని వల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తుర్కకాశినగర్ లో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరారు. తక్షణమే తాత్కాలికంగా గ్రామంలోనే సరుకులు గ్రామ ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోనీ తగిన ఏర్పాట్లు చేయాలని మండల తహసీల్దార్ బడే రాజమణికి మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అద్యక్షులు సయ్యద్ హుస్సేన్ వినతి పత్రం అందజేశారు.

### మల్యాలలో ఘనంగా దివంగత

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ వర్ధంతి వేడుకలు

**సూర్య మల్యాల**



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రం బ్యాక్ చౌరస్తా సోనియాగాంధీ గుడి వద్ద మండల కాంగ్రెస్ నాయకు లు సోమవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేని అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి కాంగ్రెస్ నాయ కులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి మ్యాక్ లక్ష్మణ్. కటికం వినయ్ దిండు ప్రవీణ్ కుమార్ తాళ్ల హరినాథ్ శ్రీకాంత్ తిరుపతి రెడ్డి రాజిరెడ్డి గొట్టి హనుమాన్లు మల్లేశం మల్లయ్య రవి సంజీవ్ పాల్గొన్నారు

## పేదలకు ఆసరాగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**సూర్య మెట్‌పల్లి**



అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ, మండలాలకు చెందిన లబ్ధి దారులకు సుమారు ఆరు లక్షల 25 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఆకుల లింగారెడ్డి, కౌన్సిలర్ యామ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, తుమ్మనపెల్లి రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, గూడూరు తిరుపతి, ముఖిమ్, జాకీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 3 సెప్టెంబర్ 2024 

## మానేరు బ్రిడ్జ్, ప్రమాద సంఘటన ప్రాంతాలను సందర్శించిన సీపీ

- ప్రజలు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దు
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వాతావరణ పరిస్థితుల రీత్యా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు పొంచి ఉన్న సందర్భంగా ప్రజలు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనారం గ్రామ చెరువులో ఆదివారము మత్స్య కారుడి గల్లంతు సంఘటన పై సీపీ చెరువు సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హుస్సేన్ మియా వాగు, గుంపుల వద్ద మానేరు వరద ఉదృతి ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి, అత్యవసర పరిస్థితిలలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రత చర్యలపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు చేశారు అదేవిదంగా కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ కారో బార్ గల్లంతైన మీర్జంపేట్ గ్రామ పరిధి కొత్తపల్లి నక్కల వాగు వద్ద ఆదివారము జరిగిన ప్రమాద ప్రాంతం ను సీపీ సందర్శించి సంఘటనకు గల వివరాలు ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.గుంపుల మానేరు బ్రిడ్జ్ పై ప్రమాదకరంగా ఉన్న సైడ్ సేఫ్టీ వాల్ ను మరమ్మత్తు చేపించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సిపి శ్రీనివాసులు



మాట్లాడుతూ ప్రజలు ఎవరుకూడా అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలు చేయకూడదని సూచించారు. వర్షాలతో, వరద ప్రవహించే ప్రాంతాలలో నదులు, కాలువలు, వంకలు, ప్రాజెక్ట్, జల పాతాల ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవరూ అధైర్య పడవద్దని,నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద రాకపోకలు నిలిపివేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, స్థానిక పోలీస్ వారికీ లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలన్నారు. భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. ప్రజలు, యువత అత్యవసరమైయితే తప్ప బయటకి రావద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతంలను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట పెద్దపల్లి డి వి పి చేతన,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘ వేంద్ర రావు, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకట్, పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి...

**సూర్య- పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి నియోజకవర్గంలోని 1176 మంది లబ్ధిదారులకు 3.05 కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్లో పంపిణీ చేశారు. తదుపరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి ఆర్ కె గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వై. యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి



రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రుణమాఫీ ఎక్కడ జరిగిందో బిఆర్ఎస్ నేతలు చూపెట్టాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లు వేసుకున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ చెల్లిస్తుందని అన్నారు. ఎన్నికల హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల వారిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూన్న మని అన్నారు... ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మత్తడికి వల కట్టడానికి వెళ్లి మత్స్యకారుడు గల్లంతు

- గాలింపు చర్యలు చేపట్టిన పెద్దపల్లి ఎసిపి కృష్ణ
- లభ్యమైన గోస్కుల కుమార్ మృతదేహం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

చెరువులోని చేపలు బయటకు వెళ్లకుండా వలలు కట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి గల్లంతు కాగా గాలింపు చర్యలో మృతదేహం లభ్యమయింది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామ శివారులోని పెద్ద చెరువులో చాపలు బయటకు వెళ్లకుండా వలలు కట్టడానికి వెళ్లి గోస్కుల కుమార్(45) గల్లంతు కాగా గాలింపు చర్యలో మృతదేహం లభ్యమైంది.మృతి చెందిన కుమార్ బేతికల్ గ్రామ వాసిగా గుర్తించారు.చెరువులో నుంచి చాపలు బయటికి వెళ్లకుండా ముత్తడి వద్ద వలలు కట్టడానికి వెళ్లి గోస్కుల కుమార్, కలవేన మొగిలి, సాగర్ల తిరుపతి, చేతి నరసయ్యులు వెళ్లగా వరద ప్రవాహానికి గోస్కుల కుమార్ గల్లంతయ్యాడు. సంఘటన స్థలానికి పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ చేరుకొని ఉదయం నుండే పోలీసులను, మత్స్య కార్మికు లను, రెస్క్యూటీమ్ సభ్యులను అప్రమత్తం చేసి ఉదయం నుంచే చెరువులో గాలింపులు చేపట్టగా కుమార్ మృతదేహం లభ్యమైంది. కుమార్ మృతదేహా న్ని చూసిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పొట్ట చేత పట్టుకొని బ్రతుకుతెరువు కోసం వచ్చి ప్రాణాలు కోల్పోవడంతో ఆటు మృతిని గ్రామం లో, ఇటు కునారం గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ ఎస్ వెంకటేష్ తెలిపారు. పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ వెంట సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్, కాల్వ శ్రీరాంపూర్ ఇన్చార్జి తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్ ,ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి, ఎంపిఓ సుదాటి గోవర్ధన్, పోలీసులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

### జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులుగా

## పోగుల విజయ్ కుమార్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పోగుల విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి స్థానిక నందన గార్డెన్లో జరిగిన పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలలో రెడ్డి భాస్కర్ ప్యానల్ పై పోగుల విజయ్ కుమార్ ప్యానల్ 42 ఓట్లతో తేడాతో విజయం సాధించారు. జిల్లా అధ్యక్షులుగా పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారిగా అల్లం సతీష్ లు ఎన్నికైనట్లు ఎన్నిక అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా తమ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,తెలంగాణ రాష్ట్ర ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అప్పాసు రాము, లగిశెట్టి చంద్రమౌళి, పల్లెర్ల ఉదయ్,కుర్మ రమేష్ బాబు, తాతరాజు, శ్రీనివాస్ ,రెడ్డి భాస్కర్,వనపర్తి శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో జిల్లాలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## వేధిస్తున్న పందుల బెడద

**సూర్య కమాన్‌పూర్**



కమాన్‌పూర్ మండలంలో పందుల బెడద వేధిస్తోంది. ప్రధాన వీధుల్లో సంచరిస్తూ వ్యాధులకు వారధిగా మారుతున్నాయి. ముఖ్యంగా పిల్లిపల్లె నుంచి కమాన్‌పూర్ వెళ్లేదారిలో నూతన కుంట సమీపంలో చెత్తాచెదారం పడేస్తుండటంతో అక్కడ పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అలాగే కమాన్ పూర్ నుంచి సిద్దిపల్లికు వెళ్లే దారిలో శ్మశానవాటిక పక్క ఉన్న చెత్తలో సైతం పందులు తిరుగుతున్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకొని పందులను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### శిథిలవస్థలో ఉన్న ఇంటి యజమానులు జాగ్రత్తగా ఉండాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని శిథిలవస్థలో ఉన్నటువంటి ఇండ్ల పట్ల ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి, మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ అధికారులు శిథిలవస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వారికి నోటీసులు అందజేశారు. ఇండ్లను ఖాళీ చేయాలని ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవలని లేని యెడల మున్సిపల్ చట్ట ప్రకారం అట్టి ఇండ్లను తొలిగించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి యజమానులు పునరావాస కేంద్రానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ ,టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీహరి,వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్ ఎంపి, పిఎంపిలకు

## మద్దతుగా గ్రామస్తుల రాస్తారోకో

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని బొంపల్లి వద్ద ఆర్ ఎంపి, పిఎంపి లకు మద్దతుగా గ్రామస్తుల రాస్తారోకో నిర్వహించారు. అర్ ఎంపీ, పి ఎంపీ లపై దాడులు నిలిపి వేసి తిరిగి వారు వైద్యం కొనసాగించాలని డిమాండ్ చేశారు. సామాన్యులను ఇబ్బంది పెట్టి కార్పోరేట్కు లాభం కూర్చేలా అధికారులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల వైద్యులుగా ఆర్ఎంపీలు గ్రామాల్లో సేవలందిస్తున్నారని వారిపై ఎలాంటి చర్యలు చేపట్టిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.



## చందుర్తి లో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పర్యటన

**సూర్య చందుర్తి**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన నేరళ్ళ సరోజన, మల్యాల రాజేశం ఇండ్లుకూలిపోగా సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం లింగంపేట గ్రామం లోని గురునాథం చెరువు అలుగు దుంకి వరద ఉధృతిని పరిశీలించారుసనుగుల గ్రామంలో వరద ఉధృతికి కోతకు గురైన రోడ్డును పంట పొలాలను పరిశీలించారు రోడ్డు మరమ్మతులు చేపట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేసారు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను వైర్లను విద్యుత్ పరికరాలను తాకరాదనిప్రజలకుసూచించారు



చెరువులు కుంటల వద్దకు ప్రజలు వెళ్ళద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ళాలన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు వరద ఉధృతిని ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికా రులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.వరదఉధృతి కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు నాగం కుమార్ పొద్దుపొదుపు లింగారెడ్డి ముకుంద రెడ్డి గొట్టే ప్రభాకర్ మ్యాకల గణేష్ పులి సత్యం దారం రామచంద్ర%శీ% జలపతి శ్రీనివాస్ మధు తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల ముంపు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా వస్తున్న వరద నీటి ఉద్రిక్తతను ఈరోజు సిరిసిల్లలో క్షేత్రస్థాయిలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి పరి శీలించారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరదనీరు భారీగా వెంకంపేట,పద్మా నగర్,అశోక్ నగర్, సంజీవయ్య నగర్ మొదలగు ప్రాంతాల గుండ పవహించే ఉదర వాగు, సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువల ద్వారా ప్రవహిస్తూ కొత్తచెరువు మీదగా తుమ్మలకుంట చెరువుకు భారీగా చేరుకోవడం వల్ల తుమ్మలకుంటలో వరద నీటి నిలువలు పెరిగిపోవడం జరిగింది. రాబోయే వర్షాల వల్ల సిరిసిల్లలో పద్మనగర్, శాంతినగర్, సంజీవయ్య నగర్,శ్రీనగర్ కాలనీలలో వరద నీటి నిలువలు నిలిచి ఆప్రాంతాలు ముంపునకు గురఅయ్యే ప్రమాదం ఉండటంచే తుమ్మలకుంట చెరువులోకి వస్తున్న



వరద నీటిని ఎస్.ఆర్.ఆర్ రిజర్వాయర్ లోకి మళ్లించడం కోసం చేపట్టవలసిన చర్యలలో భాగంగా ఈరోజు 9 ప్యాకేజ్ కాల్వను, తుమ్మల కుంట చెరువును చైర్మన్ జిందం కళ పరిశీలించారు.అదేవిధంగా సిరిసిల్ల పట్టణంలోని ఉదరవాగు కాలువలో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి వరద నీటి ప్రవాహానికి ఎ లాంటి ఆటంకం కలగకుండా కాలువలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగింప చేయిస్తూ అవసరమగు చర్యలు చేపడుతూ వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలనీ ఆదేశించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ వరద నీటి ప్రవాహాన్ని తగ్గించేలా వరద నీటి ప్రవాహ నివారణ చర్యలు మున్సిపల్ నుండి చేపడుతున్నామనీ, ఉదరవాగుపై నిర్మించిన మురికినీటి శుద్ధి కేంద్రంలో అవసరమగు మరమ్మత్తులు నిర్వహించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం ఏర్పడకుండ చూస్తామని అన్నారు.వీరి వెంట మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహాత్ బేగ్ అలీ,కౌన్సిలర్ లు దిడ్డి మాధవి రాజు,గెంట్యాల శ్రీనివాస్,గూడూరి భాస్కర్,డి.ఈ ప్రసాద్,శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,డి.ఇ నరసింహ స్వామి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఉండేనా.. ఊడేనా....

**- స్మశాన వాటికలకు నీటి గండం**

**- రూ.లక్షల రూపాయలు వాగుపాలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ముందు చూపు లేకుండా హడా వుడిగా చేసే అభివృద్ధి పనుల నిర్మాణం 'అతిమం' గా రూ. లక్షల ప్రజాధనం వృధాగా మారుతున్నది. గత ప్రభుత్వ హయంలో ప్రతి గ్రామంలో దీర్ఘకాలిక లక్ష్యంతో మంచి ఉద్దేశంతో స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, నర్సరీలు ఏర్పాటు చేశారు. అయితే ముందు చూపు లేకుండా నీళ్ల ఉధృతి ఉండే వాగులో స్మశాన వాటికలు నిర్మించడం తో వాటి మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. ఒక్కో స్మశాన వాటిక రూ. 10 లక్షలు తో నిర్మించగా ఇది వరకే రాగట్లపల్లి లోని స్మశాన వాటిక వాగు ఉప్పొంగి ప్రవహించడం తో ధ్వంసమైంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పదిర లోని చిట్టి వాగు ఉధృతంగా ప్రవహిస్తుం డటంతో పదిరలో నిర్మాణమై ఉన్న స్మశాన వాటిక 'ఉంటుందా... ఊడుతుందా' అనే అనుమానాలు కలుగుతున్నాయి. రూ.లక్షల ప్రజాధనం ఆలోచన లేకుండా నిర్మించే కట్టడాలతో వృధాగా మారుతున్నాయని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

### వైయస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు
## అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్బంగా సోమవారం బోయినపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి ని ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , బోయిని ఎల్లేష్,ఎండీ బాబు,అక్కనపెల్లి ఉపేందర్ ,సాంబ లక్ష్మి రాజ్యం, నాగుల వంశీ గౌడ్, నిమ్మ వినోద్ రెడ్డి ,పిట్టల మోహన్, నల్ల మోహన్ జంగ సత్యం , పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, అమ్మిగల్ల గోపాల్, గంగిపెల్లి లచ్చయ్య, మెరుపుల మహేష్,ద్యావ మహిపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,దండు రవి, మ్యాన కరుణాకర్, బోయిని పరశురాం, గుంటి జలంధర్, అంజయ్య , సాయి యాదవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



గోపాల్ రావు పల్లె గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వవిప్ అది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ లకు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి సునీల్ రెడ్డి,కూతురి వెంకట్ రెడ్డి, మీరాల శ్రీనివాస్ యాదవ్,కూతురి రాజు,గంగాధర మహిపాల్, కొండవేని కిషన్ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మాజీ జెడ్పిటిసి పొద్దుపొడుపు లింగారెడ్డి నాయకులు ముకుంద రెడ్డి శ్రీనివాస్ భీమరాజు కనకరాజు గొట్టే ప్రభాకర్ పులి సత్యం దారం రామచంద్రం ఫోన్ శెట్టి శంకర్ దేవుడు మల్లేశం మర్రి లక్ష్మన్ వివిధ మండలాల నుంచి వచ్చిన నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

## ఏగువ మానేరు జలాశయ సందర్శన నిషేధం

**- ఎస్సై బి.రామ్మోహన్**

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం ఉగ్రరూపం దాల్చి మత్తడి మీద నుండి భారీగా నీరు ప్రవహిస్తుండటంతో సందర్శన నిషేధించబడిందని ఎస్సై బి. రామ్మోహన్ తెలిపారు. చేపల వేటకు వెళ్లేవారు, గొర్రెల కాపరులు వాగు పరివాహక ప్రాంత రైతులు మానేరు వద్దకు వెళ్లకూడదని హెచ్చరించారు. మానేరు పరవల్లతో రోడ్డు మీదుగా, వరద నీరు వెల్లు తుండడంతో వాగుల ప్రదేశాల్లో రెండు వైపులా భారీ కేడ్లను ఏర్పాటు చేశా మని, ఏగువ మానేరు సందర్శనకు ఎవరు రాకూడదని సూచించారు.

### మాజీ ముఖ్యమంత్రి వైఎస్ కు నివాళులర్పించిన
## మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు మోర రాజు,మచ్చ శ్రీనివాస్,రెడ్డి పరుశరాములు, మహమ్మద్ హామీద్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సూదులు వేయవద్దు.. మందులు రాయద్దు ?

**- అధికారుల దాడులతో జిల్లాలో వైద్య సేవలు నిలిపివేసిన ఆర్ఎంపీలు - స్థానిక నివాసం ఉండని ప్రభుత్వ వైద్యాధికారి**

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిల్లా వైద్యాధికారి**

**- గ్రామానికో వైద్యున్ని ప్రభుత్వం నియమిస్తుందా? పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమా!అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**

**సూర్య జూలపల్లి.**

గ్రామాల్లో ఆర్ఎంపీలు సూదులు వెయ్యద్దు.. మందులు రాయొద్దు... గ్లూకోజులు పెట్టొద్దు... ఇలా జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ అధికారులు ఆర్ఎంపి,పిఎంపిల ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తరతరాలుగా వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు లేకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సమయానికి వైద్యం అందిస్తారా?స్థానిక నివాసం ఉండని ప్రభుత్వ వైద్యాధికారిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిల్లా వైద్యాధికారి ఆర్ఎంపి,పిఎంపిలు గ్రామాల్లో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆంక్షలు పెడుతున్నారు.గ్రామీణ వైద్యులుగా కొన్నేళ్లుగా ఉపాధి కొనసాగిస్తూ నిత్యం గ్రామాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ కుటుంబ సభ్యుని వలె రాత్రి,పగలనక నడవలేని స్థితిలో ఉంటే ఇంటి వద్దకే వచ్చి వైద్య సేవలు అందించి ఆరోగ్యాన్ని బాగు చేసిన గ్రామీణ వైద్యులపై తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ అధికారులు కక్ష కట్టి ఇలాంటి దాడులు చేయడం వలన ఉపాధి కోల్పోవడంతో పాటు ఎలా ముందుకు సాగాలో తెలియని అయోమయంలో పడ్డారు. ఆర్ఎంపీలు గ్రామీణ ప్రజలకు వైద్యం అందించకపోతే పేద ప్రజలు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ కు పోయే స్తోమత లేక నానా అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో వంద రూపాయల్లో తగ్గే జబ్బుకు వేలల్లో ఖర్చు పెట్టడం తలకు మించిన భారమని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు మేలు జరుగుతుందనుకుంటే పేదవారికి అన్యాయం జరుగుతుందని ప్రజలు ఘాటుగా విమర్శలు చేస్తున్నారు.



టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పల్లె దవాఖానలు పెట్టిన కానీ ఆర్ఎంపి వ్యవస్థ జోలికి పోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ,పీఎంపీలకు శిక్షణ ఇచ్చి శిక్షణ పూర్తయిన తరువాత వారికి సర్టిఫికెట్లు అందించాలని అధికారులను ఆదేశించారు.ఆయన ఆదేశాలతో తొమ్మిది నెలలు శిక్షణ కూడా అందించారు.కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఆర్ఎంపీ,పీ ఎంపీలను గుర్తించలేదు. ఎన్నికల్లో మాత్రం మమ్మల్ని వాడుకొని వదిలి వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఆర్ఎంపి,పిఎంపీలు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు చేయడం వల్ల వారిని రోడ్డుపై పడేయడమేనని ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు.ప్రజలకు చిన్నపాటి వైద్యం అందిస్తూ ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ఇప్పుడు సూదులు వేయద్దు, మందులు రాయొద్దు, గ్లూకోజులు పెట్టొద్దు అనే ఆంక్షలు పెట్టి వారిని హెచ్చరిస్తున్నారు . దీనితో కొన్ని గ్రామాల్లో వైద్య సేవలు నిలిపివేయడంతో సామాన్య ప్రజలు వైద్యం కొరకు అల్లాడిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించి ప్రజలు అవస్థలు పడుతున్న వేళ ఆర్.ఎం.పి ల సేవలు నిలిపివేస్తే గ్రామాల్లో రాత్రిపూట ఆపద వస్తే ఎవరు అందుబాటులో ఉంటారని ప్రజలు విమర్శిస్తున్నారు.

**6 రోజులుగా సేవలు నిలిపి వేసిన ఆర్ఎంపీలు...**

జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ దాడులను నిరసిస్తూ పెద్దపల్లి జిల్లాలో గ్రామీణ వైద్యులు గ్రామాల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు అందిస్తున్న తమ వైద్య సేవలను ఇప్పటికే నిలిపి వేశారు. దీంతో గ్రామస్తులు వారి వద్దకు వెళ్లి తమకు వైద్య సేవలు నిలిపి వేస్తే ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు అన్ని గ్రామాల్లో అందుబాటులో లేవని, ప్రస్తుతం వర్షాకాలం విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో జిల్లా వైద్యాధికారులు ఆలోచన లేని ఇలాంటి పనులను మానుకోవాలని పలువురు మండల ప్రజలు కోరారు.

**పెద్దపల్లి ఆసుపత్రిలో సరిపడా బెడ్లు లేవు.....**

ఆపద కోసం పెద్దపెల్లి ఆసుపత్రికి వస్తే డాక్టర్ బెడ్ కు రాస్తే ఖాళీ లేదంటున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. డాక్టర్లను గట్టిగా ప్రశ్నిస్తే ప్రైవేటు ఆసుపత్రులకు పోవాలని సూచిస్తు న్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయపాలన పాటించడం వల్ల రాత్రిపూట, మధ్యాహ్నం తర్వాత ఆరోగ్య సమస్యలు వస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లితే లక్షల్లో బిల్లులు వసూళ్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపీల సలహాలద్వారా తాము ఎంతో కొంత ఆరోగ్యాన్ని కాపాడు కుంటున్నామని గ్రామీణ వైద్యులకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల ప్రజలు ఆందోళన చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

### ఆర్ఎంపీలు లేకుంటే గ్రామీణ ప్రజలు నష్టపోతారు.



గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీల వైద్యం లేకుంటే ప్రజలు ఆరోగ్య పరంగా, ఆర్థికంగా నష్టపో తారు. ఆర్ఎంపీ లపై దాడులు ఆపాలి. పేద ప్రజలకు వెన్నుద న్నుగా నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలను ఇబ్బంది పెడితే భారతీయ జనతా పార్టీ పక్షాన ఆర్ఎంపీలకు అండగా నిలిచి ఆందోళనలు నిర్వహిస్తాం.ఎన్నికల ముందు ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్.. అధికారం లోకొచ్చిన ఆరు నెలల్లోనే గ్రామీణ వైద్యులకు గుర్తింపు, శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలు పెట్టి వేధించడం సరికాదు.

**- కూసుకుంట్ల రవీందర్ రెడ్డి బిజెపి మండల నాయకులు**

### ఆర్ఎంపీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టింది.



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం కుటుంబ సభ్యునిగా వైద్య సేవలు అందించే ఆర్.ఎం .పిలపై దాడులు చేయడం అమానుషం. ఆర్ఎంపీల సేవ లు ఆపేస్తే గ్రామాల్లో వైద్యం ఎవరు చేస్తారు. ప్రభుత్వం గ్రామానుకో వైద్యాది ,కారిని నిర్ణయిస్తుందా? ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది కనీసం సమయ పాలన పాటిస్తున్నారా? చిన్నపాటి అనారోగ్య సమస్యకు కార్పొరేట్ ఆసుపత్రులకు పోతే నెల రోజుల సంపాదన కూడా సరిపోదు. ప్రభుత్వం దాడులు ఆపకుంటే బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆర్ఎంపీలకు మద్దతుగా పోరాటం కొనసాగిస్తాం.

**- తొగరు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల నాయకులు**

### ఆర్ఎంపీ లపై దాడులు ఆపాలి



గ్రామీణ వైద్యులు రోగులకు ప్రాథమికంగా చికిత్స అందించి కాపాడుతారే తప్ప వారికి హాని కల్గించారనే విషయాన్ని ప్రభు త్వం గుర్తుంచు కోవాలి. గ్రామీణ వైద్యులపై తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ (టీజిఎంసీ) దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొ న్నం ప్రభాకర్ లకు తమపై అధికారులు జరుగు తున్న దాడుల గురించి వివరించి వినతి పత్రం అందించి తమ జీవనోపాధిని కొనసాగి ంచు టకు సహకరించాలని విజ్ఞప్తి చేసాం. ప్రభుత్వం అనుమతిస్తే సేవలు కొనసాగిస్తాం.

**చిగురు రవీందర్ రెడ్డి ఆర్.ఎం.పి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి.**

## నిండుతున్న లోయర్ మానేరు డ్యాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

**రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కరీంనగర్ సమీపంలో లోయర్ మానేరు డ్యాం నీటిమట్టం రోజురోజుకు పెరుగుతుంది. 24 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల డ్యాంలో ఇప్పటివరకు 16 టీఎంసీల నీరు చేరింది. వరద పరిస్థితి ఇలాగే కొనసాగితే రెండు రోజుల్లో డ్యాం పూర్తిస్థాయి సామర్థ్యాన్ని చేరుకుంటుంది.**



## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అకాల వర్షాలు కురుస్తుండడంతో వచ్చే వరదలతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమ వారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని చెరువులు కుంటలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు.చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంటలలో ప్రస్తుత నీటి నిల్వలు, వస్తున్న వరద ను అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మత్తడి దూకే చెరువులు, కుంటల కారణంగా ఎక్కడైనా లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురై అవకాశం ఉంటే వెంటనే సదరు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటి విడుదల

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారీ వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం ఒక్కసారి గా పెరగడంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు తెరిచి వరద నీటిని బయటికి వదిలారు. అంతటా భారీ వర్షాల వల్ల ఇప్పటికే వాగులు వరద ప్రవాహంతో ప్రమాదకరంగా ప్రవహిస్తుండగా శ్రీరామ్ సాగర్ నీటి విడుదలతో గోదావరి నది మరింత ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండగా సోమవారం నాడు అధికారులు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, కడెం ప్రాజెక్ట్ గేట్లును ఎత్తివేసి నీటిని విడుదల చేసినందున దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ బి..సత్య ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్,కడెం ప్రాజెక్టు ల గేట్లు ఎత్తి నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా రైతులు చేపలు పట్టేవారు పశువుల కాపరులు నదిలోకి దిగవద్దని కలెక్టర్ సూచించారు. ప్రజలు అధికారులకు సహకరించాలి అని తెలిపారు. 24 గంటలపాటు నీటి వనరులపై నిఘా పెట్టాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైది మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.సోమవారం ఆయన విడుదల ప్రకటనలో వరదలతో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే..మొద్దు నిద్ర పోతున్నది రేవంత్ సర్కార్ అని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లాలన్నా హెలికాప్టర్ దొరుకుతుంది...! కానీ వరదలో చిక్కుకున్న ప్రజలకు కాపాడేందుకు హెలికాప్టర్ దొరకదా..? అని ప్రశ్నించారు.కెసిఆర్ పాలనలో వరదల సమయంలో వరద బాధితుల ఆపత్కాలంలో కంటికి రెప్పలా నిలిచారు.గతంలో వరదలు వేస్తే కెసిఆర్ స్వయంగా పరామర్శించి.. ధైర్యాన్ని ఇచ్చారు.తక్షణ సాయం కింద ములుగు జిల్లాకు రూ. 2.5కోట్లు,భూపాలపల్లికి రూ. 2కోట్లు, మహబూబాబాద్‌కు రూ. 1.50కోట్లు విడుదల చేశారు అని అన్నారు.గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు.ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించండి అని అన్నారు.

# బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

**సూర్య -కోరుట్ల**

బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు తెలిపారు.కోరుట్ల సర్కిల్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై శ్రీకాంత్ తో కలిసి ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన సుందరగిరి లక్ష్మీనరసయ్య వయస్సు 40 సంవత్సరాలు అనునతను గత పది రోజుల నుండి కోరుట్ల పట్టణానికి చెందిన దాసరి రాజశేఖర్ కు నిందితుడు వివిధ ఫోన్ నెంబర్ల ద్వారా ఫోన్ చేస్తూ నీవు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నావు కనుక నీవు కోటి రూపాయలు ఇవ్వాలని ఫోన్ కాల్స్ చేస్తూ బెదిరిస్తూ చివరకు 10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపుతానని బెదిరింపులకు గురి చేశాడని



శనివారం సాయంత్రం రాజశేఖర్ కు చెందిన టీవీ సర్వీసింగ్ సెంటర్ కు వచ్చిన నిందితుడు అక్కడ ఉన్న రాజశేఖర్ ను కత్తితో పొడిచి చంపుతానని తాను అడిగిన 10 లక్షలు రెండు రోజుల్లో సిద్ధం చేసుకోమని హెచ్చరించి వెళ్లిన నేపథ్యంలో సిఐ సురేష్ బాబు ఎస్సై ఎస్. శ్రీకాంత్,సిబ్బంది పురుషోత్తం, ఎల్లయ్య , శ్రీనివాసులు నిందితుడు లక్ష్మీ నరసయ్య ను రాజశేఖర్ కు చెందిన %వామీ౦% సర్వీసింగ్ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు సీఐ అలాగేఅతని వద్దనుండి ఒక సెల్ ఫోన్ ఒక కత్తి , ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సోమవారం రిమాండ్ గురించి కోర్టుకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన సిబ్బందిని మెట్పల్లి డిఎస్పి శ్రీ ఉమామహేశ్వరరావు అభినందించారు. అలాగే ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుంది అనిగతంలో ఇదేవిధంగా అక్రమ వసూళ్లకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై %ూా.ఐ ాజు% నమోదుచేసి జైలుకు తరలించడమైనది అని హెచ్చరించడం జరిగిందనీ అన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య, రాయికల్**



గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో ఉధృతంగా పారుతున్న పెద్ద చెరువు మత్తడిని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.జగిత్యాల నియోజకవర్గ ప్రజలు అందరూ భారీ వర్షాల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పనీ ఉంటే మాత్రమే బయటకు రావాలని,పొంగుతున్న వాగులు,వంకలు,రోడ్లు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను కోరారు.ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే అధికారుల దృష్టికి,తన దృష్టికి తీసుకురావాలని,ఇదివరకే అధికారులను ఫోన్ ద్వారా అప్రమత్తం చేయటం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు.పాత ఇళ్లలో ఉన్న వారు గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని,అట్టి వారు అధికారుల దృష్టికి తీసుకువస్తే గ్రామ,మండల కమ్యూనిటీ హాల్,ప్రభుత్వ స్కూల్ తదితర స్థలాల్లో ఉంచి,ఆహారం,వసతి సౌకర్యం కల్పిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర్ హనుమాన్లు,కే డి సి సి మాజీ చైర్మన్ పడిగెల రవీందర్ రెడ్డి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మహేంద్ర బాబు,నాయకులు చంద్ర తేజ,షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథిఅధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య -కోరుట్ల**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల లో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపకుల పోస్ట్ లకు అర్హులైన వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నమని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. ముత్యం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీలవివరాలు:తెలుగు-1,హిస్టరీ-1, కెమిస్ట్రీ-1, ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కనీసం 55 శాతం మార్కులు ఉండాలని ,ఎస్సీ ,ఎస్టీలకు 50 శాతం మార్పు ఉండాలన్నారు. నెట్, సెట్, పీహెచ్ డి, కలిగిన అభ్యర్థులకు ,టీచింగ్ లో అనుభవం ఉన్న వారికి వెయిటేజ్ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో ఈనెల 3 నుండి 6వ తేదీ వరకు కార్యాలయ సమయం ఉదయము 10 .00 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు బయోడెటా, ఒక సెట్ సర్టిఫికెట్ల జిరాక్స్ పత్రాలు సమర్పించి 9వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటుగా నేరుగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కావాలని తెలిపారు. అర్హతలు కల్గి, టీచింగ్ లో అనుభవంగల వారికి ,ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల వైస్ ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్ 9885588419 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## అడిషనల్ ఎస్పీని అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర డిజిపి నుండి ప్రశంసలు పొందిన జగిత్యాల అదనపు ఎస్పీ భీమ్రావును జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో భారత ప్రధాని జిల్లా పర్యటనలో సందర్భంగా భద్రతాపరంగా నిర్వహించిన డ్యూటీలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఏ ఆర్ అదనపు ఎస్పీ భీమ్ రావుకు రాష్ట్ర డిజిపి "కమెండేషన్ లెటర్" ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి కమెండేషన్ సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఇదే స్పూర్తితో పనిచేస్తూ మరిన్ని రివార్డులు, అవార్డులు సాధించాలని సమర్థవంతమైన సేవలు ద్వారా పోలీసులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య ధర్మపురి:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు 15వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నంది కూడలి వద్ద రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సింహరాజు ప్రసాద్, సుముఖ్, స్తంభంకాడి గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## వరద నీటితో ఉప్పొంగుతున్న వంతెనలను పరిశీలించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని గోవింద్ పల్లె, మోతే బ్రిడ్జ్, గొల్లపెల్లి రోడ్ తో పాటు పెరుకపల్లె బ్రిడ్జ్,ఆనంతారం బ్రిడ్జ్ లను మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారిపై అనంతారం రోడ్డం వద్ద ఉన్న వంతెన నిర్మాణం చేపట్టకపోవడం విచారకరం అన్నారు. జగిత్యాల పట్టణంలోని మోతే,గొల్లపెల్లి రోడ్,గోవింద్ పల్లె బ్రిడ్జ్ లు పొంగి పోర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారన్నారు. జగిత్యాల పట్టణంలోని 30వ వార్డ్ ఖిలగడ్డ ప్రాంతానికి చెందిన దుమల దుబ్బరాజవ్వ ఇల్లు పూర్తిగా నీట మునుగగా మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి పునరావాసం కలిపించవల్సిందిగా కోరారు. అధికారంలో ఉన్న, లేకున్నా ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల మాజీ జెడ్పీటీసీ మహేష్,అర్బన్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మ గంగాధర్,రూరల్ మండల నాయకులు పడిగెల గంగారెడ్డి,అర్బన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్తయ్య,నాయకులు రిజ్వాన్,నీలి ప్రతాప్,భగవాన్ రాజ్,హరీష్,రాంకీ,మోహన్,అఫ్రోజ్,సల్మాన్,జావిద్,ఫహద్,షేరు,నూమాన్ తదితరులున్నారు.



## వైఎస్ఆర్ కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని, జగిత్యాల నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడు నిర్మాణం, జగిత్యాల పట్టణంలో బైపాస్ రోడ్ జగిత్యాల చుట్టూ రింగ్ రోడ్స్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వారి కృషితో అభివృద్ధి చేసుకో కలిగాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ చైర్మెన్లు విజయలక్ష్మి, గిరి నాగభూషణం, నాయకులు గాజుల రాజేందర్, బండ శంకర్ పాల్గొన్నారు.



## వైయస్ఆర్ సేవలు మరువలేనివి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను స్థానిక అంగడి బజార్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, పిసీసీ కార్యవర్గ సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి, మాజీ కెడిసీసీబి డైరెక్టర్ గుడి మల్లిఖార్జున్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు జామల్పూరి రాజేందర్, పర్లపల్లి ప్రసాద్,ముమ్మాడి స్వామీ, కంచర్ల రవి, చంద్రమోహన్ రెడ్డి,పాశపు కిషన్ రెడ్డి, కొండూరి రాజేష్, నాగార్జున్ ,వినోద్ రెడ్డి,జంగ మల్లేశం, సంగ యాది,రమేష్,సలాం, రాజమల్లు, జగన్ రెడ్డి,గంగయ్య, లక్ష్మారెడ్డి,శ్రీనివాస్, నిఖిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల వల్లే తాసిల్దార్ కార్యాలయం చుట్టూ జలమయం

**-ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**



రాష్ట్రంలో రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చూట్టూ జలమయంగా మారిందని చెరువులు కుంటలు కబ్జా చేస్తు అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. సోమవారం కోరుట్లలో జలమయం అయినా ప్రాంతాలను కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ పక్షాన వివిధ సంఘాల నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం తహశీల్దార్ ఇట్యాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో ఆదర్శనగర్, ముత్యాల వాడ,అయిలాపూర్ రోడ్,తాళ్లచెరువు లోతట్టు ప్రాంతాలు ఇంక కొన్ని వార్డులు జలమయం అయ్యాయని పేర్కొన్నారు. వాగు పరివాహక ప్రాంతం చెరువులు కుంటలు బఫార్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు చేయడం కోరుట్లలో ఆనవాయితీగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో తీసుక వచ్చిన హైడ్రా తరహా చట్టాన్ని కోరుట్లలో కోడ్రా పేరిట చట్టాన్ని తెచ్చి ఆక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించి ప్రభుత్వ స్థలాలను కాపాడలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం నాయకులు చింత భూమేశ్వర్, ఇట్యాల రాజేందర్, షాహేద్ మహ్మద్ షేక్, ఎలిశెట్టి గంగారెడ్డి, ఆలీ నవాబ్, శనిగారపు రాజేష్, సురేష్, ప్రసాద్, అఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి...

**సూర్య మెట్పల్లి:-**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడు కలను కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు ఆయన నివాసంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన గోవర్ధన్,కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, కల్లెడ గంగాధర్, ఆనంద్ రెడ్డి,తోగిటి నాగరాజు,సమీర్ సర్కార్,కోరే రాజ్ కుమార్,యండి అన్వర్ పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తగా ఉండాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - గోదావరి తీరా పరిసర ప్రాంతాలను పరిశీలించిన అడ్లూరి

**సూర్య ధర్మపురి**

గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురిలోని గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని లక్ష్మణ్ కుమార్, అడిషనల్ కలెక్టర్, డీఎస్పీ మండల అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు తీసుకుంటున్న సహాయక చర్యలపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కడెం ప్రాజెక్ట్ గేట్ల ఎత్తడం వల్ల



గోదావరి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. గోదావరి తీర ప్రాంత ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని, అట్టి కేంద్రాల్లో ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించిందని తెలిపారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదనీ మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి అధికారులు, మా పార్టీ నాయకత్వం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సౌకర్యాలు అందజేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు వీరి వెంట తహసిల్దార్ ఎం ఏ ఖయ్యూం,ఎంపీడీవో బి. చిరంజీవి,ఐబి డీఈ భాస్కర్,వివిధ శాఖల అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గోదావరి పరివాహక ప్రాంతాలను సందర్శించిన

# అడిషనల్ కలెక్టర్

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతమైన బోర్నపల్లి గ్రామాన్ని జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.గౌతమ్ రెడ్డి సోమవారం సందర్శించారు.అధిక వర్షాల వలన, ఎస్సారెస్పీ కడెం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడం వల్ల గోదావరి లో నేటి ప్రవా హాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ నాయకులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గోదావరి ముంపు ప్రాంతమైన కుర్రు నుండి ఐదు కుటుంబాలను బోర్నపల్లి గ్రామానికి తరలించడం జరిగిందని స్థానిక అధికారులు సబ్ కలెక్టర్‌కు తెలిపారు. అలాగే లోయగూడెం పరిస్థితి గూర్చి ఆయన వివరాలు తెలుసుకున్నారు. మండలంలో లో లెవెల్ వంతెనలు, అలాగే వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు వివరాలను స్థానిక తహసిల్దార్,ఎంపీడీవోను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ కడెం ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయడం వల్ల గోదావరి నది తీరా ప్రాంతాల వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలు వెల్లడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఎ డివిజన్ ల ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను జిఎంలు నరేంద్ర సుధాకరరావు (ఆర్జీ-3), కొప్పుల వెంకటేశ్వరు (ఏపిఎ)లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆర్జీ-3 జి.ఎం. నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఆగస్టు నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 4.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.15 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 38.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 26.42 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 69 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదే విధంగా 5.47 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఆగస్టు నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.83 లక్షల టన్నులు అనగా 129 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.32 లక్షల టన్నులు అనగా 66 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి ఆగస్టు నెలలో నిర్దేశించిన 0.17 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.11 లక్షల టన్నులు అనగా 63 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, 0.23 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని, అందుకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ముమ్ముందు ఉద్యోగుల ందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## నాగారం చెరువు తూంను పరిశీలించిన అధికారులు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువు తూం లీకేజ్ అవుతుండటంతో ఇరిగేషన్ ఈఈ సంత్ ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలంలో చెరువులు, కుంటలు ఏమైన ప్రమాదంలో ఉంటే పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు. చెరువుల్లో, కుంటల్లో నీటిని వృధా కాకుండా నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటిని వృధా చేయకుండా చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. తూంలకు లీకేజ్లు ఉంటే వెంటనే సరి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య,తర్రె లింగం, సుర యాదయ్య, పూదరి మహిపాల్, మల్లయ్య తో పాటు రైతులు ఉన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు

**సూర్య ఎండపల్లి**



జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పవన్ కళ్యాణ్ వీరాభిమాని మంతెన సంజీవ్ యువతకు సూచించారు. పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో సోమవారం మంతెన సంజీవ్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఘనంగా డి జె తో ధర్మారం నుండి రాజారాం పల్లి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తాజా మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏలేటి చంద్రా రెడ్డి లు హాజరు కాగా సంజీవ్ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సుచించారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత తల్లిదండ్రుల ఆశయాలను గుర్తెరిగి లక్ష్యసాధనతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బండారి సంతోష్, మంతెన బద్రి, భోగ అనిల్, తాళ్లపల్లి నవీన్, పుప్పాల సతీష్, బోయినీ రాజు, బొజ్జారపు సంజీవ్, విజయ్ కుమార్, బండ హరీష్, సంగ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యానికి ఆర్థిక సహాయం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతున్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి మండలం కమాన్పూర్ గ్రామానికి చెందిన పూల నాగేందర్ పేషెంట్ ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పరామర్శించి వారికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేసినారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరిపురం నాగప్రసాద్ లావణ్య, మండల్ సోషల్ మీడియా కోర్డినేటర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూస ప్రశాంత్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన కాలనీవాసులు

**సూర్య సైదాపూర్**



హుస్నాబాద్ లోని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో దుద్దెనపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మిడ్ మానే రు కెనాల్ కాలువ వలన ఇండ్ల ముంపునకు గురవుతున్న బాధితులు సమస్యను మంత్రి పొన్నంకు ప్రభాకర్ కి వివరించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి నెలరోజుల్లో లోపే మీ సమస్యను పరిష్కరిస్తానని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారం శ్రీనివాస్ ఎస్సీ కాలనీవాసులు కరుణాకర్ మల్లయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరు నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరంమండలం గునుకుల కొండాపూర్ గ్రామంలోని దళిత కాలనీలో డ్రైనేజ్ కురుకపోయి నీళ్లు నిలవడంతో అధికారులతో కలిసి దెబ్బతిన్న రోడ్లను డ్రైనేజీని పరిశీలించి వెంటనే డ్రైనేజీలో కూరుకు పోయిన చిత్తను తొలగించి వర్షాలు తగ్గిన తర్వాత సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు అదేవిధంగా చీమలకుంటపల్లి గ్రామంలో పర్యటించి తుమ్మనిపల్లి , చీమల కుంటపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లను కల్వర్టు ను అధికారులతో కలిసి పరిశీలించి నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంకి చెందిన మండలోజు శ్రీనివాస్, రవికుమార్, రమేష్ వారి తల్లి రాధమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను,అలాగే పడకంటి వెంకట స్వామి మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలిపారు.వీరి వెంట మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమాండ్లు,కో ఆప్షన్ సభ్యులు మహేందర్ బాబు,నాయకులు పడిగెల రవీందర్ రెడ్డి,చంద్ర తేజ,షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రంట్ లైన్ సూపర్వైజర్స్ కి

# స్ట్రక్చర్డ్ శిక్షణ తరగతులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా నందు ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్‌ల కోసం స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి శిక్షణ తరగతులను ప్రారంభించారు.సోమవారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు రెండు వారాలపాటు రెండు బ్యాచ్లుగా ఆర్జీ-2 మరియు ఆర్జీ-3 ఏరియాకు చెందిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. గనుల్లో ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు చేస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించే విధంగా ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర ఎంతో ఉంటుందని, మారుతున్న కాలంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ శిక్షణ ద్వారా పనిలో నైపుణ్యత పెంపొందించుకునే విధంగా ఉపయోగపడుతుందని ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల గనులలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు ఎస్ఓపి, ఎస్ఎంపి లను తప్పనిసరిగా అమలు చేయాలని జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, యంటి డిజిఎం ఎస్డీఎం హుసైనీ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, శిక్షణ ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి సాంబయ్య, మహేశ్, మరియు శిక్షణకు వచ్చిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రాజరాంపల్లి వంతెనను పరిశీలించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్

**సూర్య ఎండపల్లి**



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎండపల్లి మండలంలోని రాజరాంపల్లి, పాతగూడుర్ గ్రామాల మధ్య గల వంతెనన పూర్తిగా మునిగిపోవడంతో సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొత్త వంతెన 90 శాతం పూర్తి అయినప్పటికీ విద్యుత్ వైర్ల వలన రాకపోకలకు ఆటంకం కలుగుతుందని ఈ సమస్య గురించి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కడెం ప్రాజెక్ట్ నుండి కూడా నీటిని విడుదల చేయడం వల్ల గోదావరిలోకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుందని కాబట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి, వాగులు చెరువులకు నీరు చేరే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించడం జరిగిందని, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వాసితులకు అన్ని వసతులు కల్పించాలని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, వరదల వల్ల గ్రామాల్లో చాలా రోడ్లు దెబ్బతినడంతో, వాటికి కూడా తాత్కాలికంగా మరమత్తులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ఫర్మర్స్ పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని, ప్రజలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్, అధికారులు,పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగిందని,ఎవరికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, సహాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధిక్షారులు కాంగ్రెస్ నాయకులు మద్దుల మద్దులగోపాల్, జితేందర్ రెడ్డి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసిసి కార్యవర్గ సభ్యులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గెలు శ్రీనివాస్, పుదురి రమేష్, సంఘ రమేష్ గాజుల విజయ్, జి రెడ్డి మహేందర్ రెడ్డి పాత గూడూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల గుండెచప్పుడు... వైయస్ రాజశేఖర్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



దేశంలో అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి 19 వర్ధంతి వేడుకలను గంభీరావుపేట పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరీ శంకర్ దేశెట్టి రాజశేఖర్ జంగం రాజు ఎడబోయిన ప్రభాకర్ రాజు వీర్ సుస్రాతుల్లా యాదుళ్ల తాహెర్ బంగ్లా రాజు గౌడ్ వేషాల వెంకటి లక్కం నాంపల్లి గంధయాడపు శంకర్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా వీర బుచ్చయ్య

**సూర్య సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా వీర బుచ్చయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతకు ముందు వీర బుచ్చయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేసున్నారు. పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ఆర్ఏఎస్ పి లతను ఖమ్మం జిల్లాకు, సూర్యాపేట జిల్లా జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న సురేష్ కుమార్ ను వనపర్తి జిల్లా కు, ఒంటేరు దేవరాజు ను ములుగు కి, ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ఈ.హరికిషన్ ను హైదరాబాద్కి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సిరిసిల్లలో అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా, నిబంధనలను పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్లకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం లో గత 5 సంవత్సరాలలో నిర్మించిన వార్డుల వారీగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి చట్ట విరుద్ధంగా నిర్మించిన భవనాలను కూల్చివేయాలని,అక్రమ నిర్మాణాలు జరగకుండా మున్సిపల్ అనుమతితో నే నిర్మాణాలు జరిగేటట్టుగా చర్యలు తీసుకోవాల ని కోరారు.సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులలో ఖాళీ స్థలాలలో ప్లాట్లు కొట్టి ఏళ్లు గడుస్తున్నా అట్టి స్థలాల యజమానులు శుభ్రం చేయకుండా వదిలేయడంతో వర్షపు నీరు నిలిచి,పిచ్చి మొక్కలు పెరిగి ఈగలు,దోమలు,పందుల కు,విష పురుగులకు ఆవాసాలుగా మారి ఆప్రాంతంలో నివాసం ఉండే ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అట్టి స్థల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షులు అన్నల్దాస్ గణేష్,సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, సిరిమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో పోషకార వారోత్సవాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ నేల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు పోషకార వారోత్సవాలు కార్యక్రమాలను నిర్వహిస్తుండగా చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో సోమవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ పోషకార వారోత్సవాలపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు, అంగన్వాడి యొక్క సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలోని మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు, అలాగే అంగన్వాడి ఉపాధ్యాయులు నెలసరి సమావేశాన్ని కూడా నిర్వహించి ప్రగతి నివేదికలను పరిశీలించారు.

### పొంగి ప్రవహిస్తున్న ఎగువ మానేరును

## సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం ఉగ్రరూపం దాల్చి మత్తడి ఉధృతంగా పొంగి ప్రవహిస్తుంది.మానేరు జలాశయంను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా మత్తడి వద్ద బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి టెంకాయలు కొట్టి గంగమ్మ తల్లికిపూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య ,గంభీరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుహమీద్ మాట్లాడుతూ ఎగువ మానేరు జలాశయం కోసంకాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందన్నారు. ఒకరిద్దరి కి రుణమాఫీ జరగకపోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారిని రెచ్చగొట్టి రుణమాఫీ జరగడం లేదని ఆరోపించడం వాళ్లంతా మూరు?లు దేశంలో ఎవరూ లేరని వారు విమర్శించారు, గంగమ్మ తల్లి పూజా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి నాయకులు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్ రెడ్డి, నర్మాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరగంటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### సముద్రాలింగాపూర్ ఎస్సీ వర్గీకరణ

## వ్యతిరేక పోరాట కమిటీ ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం సముద్రాలింగాపూర్ గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట నూతన కమిటీని వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా బాధ్యులు ఎగదండి స్వామి మల్యాల రాజ్వీర్ ఎడబోయిన రాజు బండ రమేష్ల సమక్షంలో సముద్రా లింగాపూర్ గ్రామ కన్వీనర్ గా కరికే బాబు, పంతగాని రామచంద్రం వడ్డేటి శ్రీనివాస్ గూటం శ్రీనివాస్ తిరుపతి దార చంద్రం లు ఎన్నికయ్యారు.



## డాక్టర్ వైయస్ఆర్ కి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఆరోగ్యశ్రీ పథకంతో పేదల ఆయు ష్షు పెంచిన దివంగత మాజి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు.దివంగత ముఖ్యమంత్రి, సబ్బండ వర్గాల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వైయస్సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించాలని గుర్తు చేశారు.వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి 50% విద్యుత్ సబ్సిడీ, అంత్యోదయ కార్డులను అందించిన మహెూన్నతమైన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఆయుష్షు పెంచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, నాగుల సత్యనారాయణ గౌడ్,ఆడెపు చంద్రకళ,బోప్ప దేవయ్య,గోలి వెంకట రమణ, ప్రతిపాక లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని రాజీనామా

**- త్వరలో ఎన్నికలు**

**సూర్య మంథని రూరల్**



మంథని పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా సముద్రాల శ్రీనివాస్ రాజీనామాను ఆమోదించారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నల్మాస్ ప్రభాకర్ బాధ్యతలను తీసుకున్న అనంతరం రాజీనామాను స్వీకరించారు. మంథని పట్టణం కళ్యాణ మండపంలో మహాసభ కార్యదర్శి కొమురవెల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నల్మాస్ ప్రభాకర్ మంథని పట్టణ కార్యవర్గాన్ని వారి విన్నపం మేరకు ఆమోదించారు.ఇట్టి ఆమోదించిన రాజీనామాను రాష్ట్ర మహాసభకు పంపించి త్వరలోనే ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు ఓల్లాల సత్యనారాయణ, ముస్త్యాలదామోదర్,కొత్త శ్రీనివాస్,ఎల్లంకి వంశీ, ఒల్లాల నాగరాజు,రావికంటి మనోహర్,చందా ఈశ్వర్, రాచర్ల నాగరాజు, బజ్జూరి ప్రవీణ్, కొమురవెల్లి రాజు, ఎల్లంకి కేదారి,కొమురవెల్లి దత్తు,రావికంటి చందు, మణికంఠ ప్రకాష్,దొంతుల మేఘశ్యామ్,కొమురవెల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### యు.ఎస్.ఎఫ్.ఐ (USFI) పెద్దపల్లి జిల్లా

## కార్యదర్శిగా రామగల్ల సురేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా రామగల్ల సురేష్ను నియమించినట్లు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి తెలిపారు ఈ సందర్భంగా రామగల్ల సురేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామ న్నారు. నా పైన నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా నియమించిన యుఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర కార్యదర్శికి మదం తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కేజీ రియంబర్స్మెంట్ 8000 కోట్లు రూపాయలను విడుదల చేయాలన్నారు విద్యార్థిని విద్యార్థు లకు ప్రస్తుతం ఉన్న ధరలు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నీటి నిల్వలను తొలిగించిన గ్రామ పంచాయతీ సిబ్బంది

**సూర్య కమాన్పూర్**

కమాన్పూర్ మండలంలో గత వారం రోజుల కురుస్తున్న వర్షాలకు నీటి నిల్వలు ఉండి ఇండ్లలోకి చేరుతున్నాయి. మండలంలోని కిష్టంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రోడ్డుపై వరద నీరు రావడంతో గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి జేసీబీతో కెనాల్ శుభ్రం చేసి వరద నీరును కిందికి పంపించారు. చెట్లు చెత్తాచెదారాలతో కెనాల్ నిండిపోగా వాటిని తొలగించి యథావిధిగా నీరును కిందికి పంపిస్తున్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత వైఎస్ఆర్

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత వైఎస్ఆర్ అని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.వారు మాట్లాడు తూ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సంద ర్భంగా వేములవాడ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళు లు అర్పిస్తున్నామని తెలిపారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేసిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కొనియాడారు.పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేక వారికి అండ గా ఉండాలని ప్రశ్నించే గొంతుకగా మండుటు ఎండలో పాదయాత్ర చేస్తూ ఎక్కడికి అక్కడ ప్రజా సమస్యలపై పోరాటం చేశాంన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటన్నిటిని పరిష్కరిస్తూ రైతును రాజుగా చేయడం లక్ష్యంగా పనిచేశారని, మహిళలకు పావలా వడ్డీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చారన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందేలా చేశారన్నారు. రైతన్నకి సాగునీరు అందించాలని జలయజ్ఞం కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని, ఆనేక సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేస్తూ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వారి అకాల మరణం బాధాకరం అన్నారు.ఆ మహానేతను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతున్నామని, వేములవాడ దేవస్థానం చైర్మన్గా వారి ముఖ్య మంత్రి ఉన్నప్పుడు రెండుసార్లు అవకాశం వచ్చిందన్నారు. జడ్పిటిసిగా ఎంపీటీసీగా ఉన్నప్పుడు వారితో ప్రయాణం చేసే అవకాశం ఏర్పడిందన్నారు.వారు ముఖ్యమంత్రి అయ్యాక మన ప్రాంతంలో సమస్య ఉందని చెప్పగానే వెంటనే స్పందించేవారని, ప్రధానంగా సాగు నీరు ఇబ్బంది ఉందని చెప్పగానే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వేములవాడ నియోజకవర్గం వరకు సాగునీరు అందించారన్నారు.ఆనాడు 1731 కోట్లు మంజూరు చేయించారని, వారి హయాంలోనే షాజునగర్ ప్రాజెక్టు, రుద్రంగి నాగారం చెరువు, చందుర్తి ప్రాజెక్టు పూర్తయిందన్నారు. వారు మరణించిన తర్వాత ప్రాజెక్టును పట్టించుకోలేదని, మరిపల్లి ప్రాజెక్టు పూర్తి కాలేదు, కలికోట సూరమ్మ చెరువు పూర్తికాలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొన్నటి బడ్జెట్లో 325 కోట్లు వెచ్చించి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని ముఖ్య మంత్రి తెలిపారు.మన ప్రాంతంలో విద్యకు సంబంధించి నాలుగు జూనియర్ కాలేజీలను ఆనాడు వైఎస్ మంజూరు చేయించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కడప జిల్లాలో ఒకే మండలంలో రెండు కాలేజీలు మంజూరు చేస్తే మళ్లీ చందుర్తితో పాటు రుద్రంగికి జూనియర్ కాలేజీ మంజూరు చేశారన్నారు. వేములవాడ పట్టణానికి తాగునీరు ఇబ్బంది ఉందని తెలిపితే 9 కోట్ల మంజూరు చేశారని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డికి వేములవాడతో విడదీయాలని సంబంధం ఉందని, వారి ఆలోచనలు ముందుకు తీసుకెళ్తామన్నారు.ఆనాడు రాజశేఖరరెడ్డి చేసిన ఆలోచనలతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి మరిన్ని కొత్త ఆలోచనతో ముందుకు పోతున్నారని, రాహుల్ గాంధీ మొన్న చేసిన పాదయాత్రలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రను గుర్తు చేశారని, రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని సంకల్పించారు.వారి ఆలోచన విధానాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టుదలతో ముందుకు తీసుకెళ్తూ రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చూడాలని తపించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేయాలని అన్నారు.

## మత్తడి దూకుతున్న చెరువులు, తగ్గని వరద ఉధృతి

### - జిల్లా కేంద్రానికి రాకపోకల అంతరాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి, భేతిగల్, వీణవంక చెరువులు మత్తడి దూకుతుండడంతో భారీగా పంటలు నీట మునిగాయి. వీణవంక - జమ్మికుంట రహదారిపై రెండో రోజు వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిపివేసి దారి మళ్లించారు. వీణవంక వాగు ఉధృతంగా పారుతుండడంతో రామకృష్ణాపూర్ చెక్ డాం వద్ద కరకట్ట పూర్తిగా కోతకు గురైంది. దీంతో రైతులు పంట పొలాలు మునిగిపోతాయని ఆందోళన చెందుతున్నారు. మామిడాల పల్లి గ్రామ శివారులో కరీంనగర్ రహదారి పూర్తిగా కోతకు గురవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు దాదాపు 120 ఎకరాల్లో వరి పంట, పత్తి పంటలు నీట మునిగాయి. విద్యుత్ కు అంతరాయం కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మానేరు ఉధృతంగా ప్రవహిస్తూడంతో తీర గ్రామాల ప్రజలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్య క్షుడు సామ మోహన్ రెడ్డి ఆధ్వ ర్యంలో దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. రుద్రంగిలో ఇందిరాచౌక్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, సూర యాదయ్య, తర్రె లింగం, అక్కెనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, దాసు, గంగాధర్, రెడ్డి, అరవింద్, రాజ్ కుమార్తో పాటు పాల్గొన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న మానేరు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మానేరు నది పరవళ్ళు తొక్కు తోంది.రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువన నర్మాల డాం నుండి పొంగిపొర్లాడంతో సిరిసిల్ల మానేరు వాగు ఆ ఒడ్డు ఈ ఒడ్డు పట్టుకొని పరవళ్ళు తొక్కుతోంది.సిరిసిల్ల మానేరు నదిలో గంగమ్మ గలగల పారుతుంది. సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలను తాకుతూ విస్తరించి ఉన్న మానేరు నది ఒక్కసారిగా ఆ ఒడ్డు ఈ ఒడ్డు పట్టుకొని నీరు ప్రవహిస్తుంది.రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎగువన ఉన్న కూడలి వాగు నుండి వరద ఉధృతి నర్మల జలాశయంలోకి నీరు వచ్చి చేరడం,అక్కడి జలాశయం నుండి నీరు ఎగిసిపడి సిరిసిల్ల మానేరు వాగు నుండి గలగల పారుతుంది. సిరిసిల్ల గంగమ్మ ఒడి నుండి జారిపోతున్న నీటి ప్రవాహాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు.బతుకమ్మ ఘాటు వద్ద వరద ఉధృతి కనులారా ఆస్వాదించారు.మరి కొంత మంది మానేరు బ్రిడ్జి పైన నిలబడి పరవళ్ళు తొక్కుతున్న గంగమ్మ తల్లిని కనులారా తిలకించారు. మానేరు తీరాన ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అర్కండ్ల వాగును సందర్శించిన తహసిల్దార్

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో అర్కండ్ల వాగను సందర్శించిన తహసిల్దార్ ఎడతెరిపి లేకుండా రెండు రోజులు కురిసిన భారీ వర్షం వల్ల వాగు వరద ఉధృత పరిస్థితులపై జాగ్రత్తగా ఉండాలని వాగును పరిశీలించి ఎవరు కూడా వాగు తగ్గే వరకు రాకపోకలు చేయకూడదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ బత్తుల భాస్కర్ సోమవారం తెలిపారు. అర్కండ్ల వాగును పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ శ్రీనివాస్.

## ప్రమాదకరంగా గుంత, పట్టించుకోని అధికారులు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామంలోని ప్రధాన రహదారి మధ్యలో సీసీ రోడ్డు డ్యామేజీ అయ్యి ప్రమాదకరంగా మారింది. దీంతో గ్రామంలోని ప్రధాన ఆలయాలకు, పొలాలకు వెళ్లే రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముంచెత్తిన వాన, స్తంభించిన రవాణా, ప్రజలకు తప్పని కష్టాలు

**సూర్య కోనరావుపేట**




గత మూడు రోజులుగా కోనరావుపేట మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం కొద్దిసేపు గెరువిచ్చిన అక్కడక్కడ వాన ముసురుకుంది. భారీ వర్షాలతో నిమ్మ పెల్లి మూలవాగు ఉప్పొంగి ప్రధాన రహదారి వంతెన పూర్తిగా ధ్వంసం అయింది దీంతో మరిమడ్ల, నిజామాబాద్ జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారికి రాకపోకలు బంద్ అయ్యాయి. మూలవాగు పరివాహక గ్రామాలు వట్టి మల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల రైతులు వాగవతలి పొలాలకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అలాగే కొండాపూర్ పెంటివాగు పై నున్న లో లెవెల్ వంతెన పాక్షికంగా ధ్వంసం అయింది. దీంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో పూలేరు పోషవ్వ ఇల్లు వర్షానికి కూలడంతో పోషవ్వను పంచాయతీ సెక్రెటరీ సతీష్ వేరే వాళ్ళ ఇంటిలోకి షిఫ్ట్ చేయించాడు. అలాగే వర్షానికి పలు గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. మూలవాగుపై హై లెవెల్ వంతెనలను నిర్మించి శాశ్వతంగా నిలిచేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి

**సూర్య మంథని**



భారీ వరదల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని మునిసిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి తెలిపారు. మంథని సమీపంలో గోదావరి నది ఉధృతిని స్థానిక సీఐ బి రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన ఉన్న కడెం, శ్రీరామ్ సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులలో సామర్ధ్యానికి మించి నీటి నిల్వలు పెరగడంతో ఆ నీటిని దిగువకు విడుదల చేస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పంట పొలాలలో మోటార్లు, పైపులు జాగ్రత్తగా తీసుకోవాలని, భారీ వరదతో నీరు లోతట్టు ప్రజల ఇళ్లలోకి చేరే అవకాశం ఉన్నందున,, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండరాదని, ఇట్టివారు మున్సిపల్ ఆఫీసులో సమాచారం తెలియజేస్తే వారికి పునరావాసం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. వీరితో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జానసేనా పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని అంతర్గాం మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు రావుల మధు హాజరై మండల కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం రావుల మధు అంతర్గాం మండలంలోని వివిధ గ్రామాల యువకులు జనసేన పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు మధు మాట్లాడుతూ.... రానున్న పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ అన్ని గ్రామ పంచాయతీలలో పోటీ చేస్తుందని, జనసైనికులు పవన్ ఫ్యాన్స్ లాగా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి పార్టీని విజయ పథంలో నిలపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు రావుల మధు, రాజ్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి తిగుట్ల నరేష్, రాజ్ కుమార్ , రాజశేఖర్ ,మంగ, రవికాంత్ ,రాకేష్ ,తిరుపతి, తిరుపతి ,నంది అజయ్, అరవింద్ ,పవన్ మనోజ్, దేవవరం, సాగర్ ,నవీన్ ,సాగర్, విజయ్ ,రాజు, రాకేష్, రాజశేఖర్ ,అభి ,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి..

## - 9 నెలలు గడిచిన ఒక్క పిల్లర్ వేయలేదు. - పాత లోలెవెల్ వంతెన సలాక అక్రమంగా తరలింపు.

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో గంభీరావుపేట– లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి పనులు మొదలుపెట్టి 9 నెలలు గడిచిన ఒక్క పిల్లర కూడా వేయలేదని,సిరిసిల్ల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మండి పడ్డారు.గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ నాయకుల తో కలిసి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాలతో ఎగువ మానేరు ఉప్పొంగి ప్రవహించడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు



నిధులు మంజూరు చేస్తే, పాత లో లెవెల్ వంతెనను అక్రమంగా కూల్చివేసి దానిలో నుండి వచ్చిన లక్షల రూపాయల విలువ చేసే సలాకాను స్థానిక నాయకులు అధికారులు కుమ్మక్కై అమ్ముకున్నారని మండిపడ్డారు.ఏలాంటి టెండర్ ప్రక్రియ పెట్టకుండా లక్షలు విలువ చేసే సలాకను ఎలా అమ్ముకుంటారని బహిరంగంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సలాకాను అమ్ముకోవడానికి మాత్రమే నాణ్యమైన బ్రిడ్జిని కూల్చివేశారని ఆరోపించారు. గతంలో కూడా లో లెవెల్ వంతెన పై నుండి ఆర్టీసీ బస్సు కొట్టుకపోవడం జరిగిందని అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదని, ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ లక్ష్మం పురం రాజు సత్యనారాయణ శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో కూలిన ఇల్లు.....

**సూర్య, వీణవంక**



జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలిన సంఘటన వీణవంక మండలంలో చోటుచేసుకుంది. దీంతో బాధితుడు కన్నీరుమున్నీరు అవుతున్నాడు. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...... వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిమ్మల రాజయ్య ఇల్లు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నేల కూలింది. రాత్రి వేళలో ఇంటిలో దంపతులు నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలగా అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే మానవత్వం కలిగిన దాతలు ఆదుకోవాలని కోరాడు.

# జిఎం (వర్క్ షాప్స్ ఎనర్జీ మేనేజ్మెంట్) కార్పొరేట్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 8వ కాలనీ లోని జిఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ (ఇ%ఢ%ఎం) (వర్క్ షాప్స్ %ఢ% ఎనర్జీ మేనేజ్మెంట్) కార్పొరేట్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ఏరియాకు వచ్చిన ఫీగ్రాల్డ్ జేసురత్నం ని తన ఛాంబర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఏరియా కి సంబంధించిన వర్క్ షాప్స్ కు సంబంధించిన విషయాల పైన చర్చించారు. ఈ కార్యక్రమములో ఓసీపీ–3 ప్రాజెక్ట్ అధికారి మదుసుధన్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జిఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్ %ఢ% అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ మరియు డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై ఎస్ ఆర్ వర్ధంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి/బీమారం**



బివేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీమారం మండల కాంగ్రె స్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి సూచనలతో సోవ ఎవారం రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ భక్కూరి నరేష్ ఆద్వర్యంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ ప్రెసిడెంట్ భక్కూరు నరేష్ మాట్లాడుతూ నిరుపేదలకు 108,104సేవలు,విద్యార్థులకు ఫీజు రియంబస్ మెంట్,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ ఉచిత వైద్యం అందించిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీమారం గ్రామ శాఖ వైస్ ప్రెసిడెంట్ పతి గౌడ్,మాజీ సర్పంచ్ లచ్చా నాయక్,ఒడ్డాడ్ గ్రామ శాఖ ప్రెసిడెంట్ శ్రీకాంత్,నాయకులు ఉమ్మడి రవి, తేలు రాజు, అవ శంకర్, దువ్వస గంగారెడ్డి,సుర కంటి రాజిరెడ్డి,పుట్ట రాజేందర్,గంగరాజం,ఆవ గంగారం,బందేల గంగాధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ కు ప్రణవ్ బాబు నివాళి

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఆయన కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్ లాంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, తిప్పారపు సంపత్, కొల్లూరు కిరణ్, కాజీపేట శ్రీనివాస్, ఆలేటి సుశీల, వేముల పుష్పలత, సొల్లు సునీత, పంజాల రామ్ శంకర్ గౌడ్, చందమల్ల బాబు, రమేష్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, జమదగ్ని, ఖాలీద్ హుస్సేన్, చంద్రశేఖర్, మల్లీశ్వరి, తౌసిఫ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపాటలకు పూలమాలవేసి నివాళులర్పించిన లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ.శే డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా ఎండపెల్లి మండలం రాజరాంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దుల మద్దులగోపాల్ రెడ్డి , జితేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసిసి కార్యవర్గ సభ్యులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గెలు శ్రీనివాస్, పుదురి రమేష్, సంఘ రమేష్ గాజుల విజయ్, జి రెడ్డి మహేందర్ రెడ్డి పాత గూడూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని మూట పెల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సహకారంతో,స్థానిక ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి గ్రామ,మండలానికి ఎన్నో అభివృద్ధి పనులు చేయించారని,వైఎస్ఆర్ సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బెక్కం తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద రమేష్, యూత్ నాయకులు ఏలేటి రాజేందర్ రెడ్డి,నాయకులు ఆరే శ్రీనివాస్,రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైర విహారం

## - ముగ్గురికి గాయాలు - భయాందోళనలో ప్రజలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తిలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది.గ్రామానికి చెందిన బడే ధృవన్, ఓదెల రమ్య, మోకాళ్ళ లచ్చిరెడ్డీ లపై దాడి చేసి కరిచింది. దృవన్ ఇంటి ముందు ఆడుకుంటుండగా పిచ్చికుక్క ఒక్కసారిగా మీద పడి కరిచింది. భుజానికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడ్డ బాధితులను ఇద్దరు కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, మరొకరు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు.అలాగే లింగంపల్లి రవికి చెందిన లేగ దూడపై దాడి చేసి గాయపరిచింది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళన గురవుతున్నారు. గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తున్నాయో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, ఉన్నతాధికారుల స్పందించి గ్రామాల్లో వీధి కుక్కలను నివారించాలని కోరారు.



# కోనరావుపేటలో ఘనంగా వైస్సార్ వర్ధంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట**

సంక్షేమ ప్రదాత అభివృద్ధికి విధాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చందనగిరి గోపాల్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం గా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను ,చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలుక సత్యం, గొట్టే రుక్మిణి,రాస రవీందర్ రెడ్డి,పల్లె రవీందర్ రెడ్డి,దేవరకొండ చారి, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి,నాగండ్ల భూమేష్, ప్రభాకర్ రెడ్డి,శంకర్,మానుక సత్యం, లింబయ్య, నిత్యానందం, సదానందం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతి

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకులాభరణం శ్రీనివాస్, మాజీ సర్పంచులు సోదినేని కర్ణాకర్, సామ తిరుపతిరెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, ఎస్సీ సెల్ అధ్యక్షులు రొండి రాజు, బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, ఎస్టీ సెల్ అధ్యక్షులు మానుపాటి పరశురాం బత్తిని ఎల్లాగౌడ్, సోషల్ మీడియా చిలుక ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ సురేష్, జాగరి సురేష్, శంకర్, హరినందన్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్, చింతకోటి రాజు, రణధీర్, సంపత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# హైలెవల్ వంతెన నిర్మాణం ఎప్పుడో..

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన లేక గ్రామస్తులతో పాటు మండల కేంద్రం కావడంతో వివిధ గ్రామాల ప్రజలతో పాటు ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు విధుల నిర్వహణకు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

**ప్రతి వానకాలం తిప్పలే..**

వర్షా కాలంలో వాగు ఉప్పొంగితే వంతెనపై నుంచి రాకపోకలు నిలిచి పోతాయి. ఈ లోలెవల్ వంతెనను సుమారు40 ఎండ్ల క్రితం నిర్మించారు. వాగు ఉప్పొంగిన ప్రతి సారి మునుగుతున్నది. వంతెన మీదుగా రాకపోకలు నిలిచిపోయి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. లోలెవల్ వంతెనకు అవతలి వైపుకు దాటితేనే చొప్పదండి, కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్ళవచ్చు .
హుస్సేన్ మియా వాగు పై వంతెన నిర్మాణానికి రూ. 6.5 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు పలు సందర్భాల్లో ప్రస్తావించిన నేటి వరకు ప్రతిపాదన వరకే పరిమితమైనట్లు ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ నేతలు ఎద్దేవ చేయడం ఎ˘ రి ఎా టి గా మారిపోయింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వంతెన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసి మండల ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుచున్నారు.



మండలంలోని గ్రామాలన్నీ జలదిబ్బంధంలోనే అత్యవసరమైతే జిల్లా కేంద్రం పెద్దపల్లి,ఉమ్మడి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఎటు చూసినా లోలెవెల్ రోడ్ డ్యాములే ఎక్కువగా ఉన్నాయి.ఒక రకంగా చెప్పాలంటే మండలంలోని అన్ని గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నట్లే.ప్రతి వర్షా కాలం వాగు,రోడ్ డ్యాంలు దాటేందుకు మండల ప్రజలు ఇబ్బందిప డుతున్నారు. వ ండలంలోని పలు గ్రామాల్లో లోలెవల్ వంతెనపై హైలెవల్ వంతెనలు నిర్మించాలని పలుమార్లు ప్రజా ప్రతినిధులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించి, మండల ప్రజల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# నిస్సహాయలకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - నష్టపరిహారం అందజేసిన ప్రభుత్వ విప్**

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ లో ఆదివారం రోజున ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల గసికంటి ఎల్లవ్వ కు చెందిన ఇల్లు కూలిపోగా సోమవారం ప్రభుత్వం తరఫున 50,000 రూపాయల చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అందజేసారు.వారు మాట్లాడుతు మొన్నటి రోజు వర్షాల వల్ల ఇల్లు కూలి పోయిందని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి చెప్పగానే నేడు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు.పేదలకు ఎక్కడ ఇబ్బంది తలెత్తిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరించిన నాటి నుంచే నిస్సహాయులకు సహాయం అందించడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ప్రజా పాలనలో ప్రజలు చెప్పేది వింటుంది ప్రభుత్వం, ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ఈ ప్రభుత్వము అండగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా ఆర్థిక సహాయం అందజేస్తూ మేమున్నామని భరోసా కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, వర్షాల వల్ల తెగిపోయిన రోడ్లను, చెరువులను, కుంటలను బ్రిడ్జిలను యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నిమ్మపల్లిలోని మూలవాగు, వెంకట్రావుపేట, మామిడిపల్లి గ్రామాలలో వరద ఉధృతిని పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లా అధికార యంత్రం ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తుందని, ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కింద



సహాయ అందజేస్తుందన్నారు. వేములవాడ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలో ఇల్లులేని వారికి ఇళ్ల నిర్మాణానికి బిసి లకు 5లక్షలు ఎస్సీ ఎస్టీలకు లక్షలకు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

**సూర్య, సెంటినరీ కాలనీ**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ (ఐఎన్టియుసి) భవన్ లో రామగిరి మండల పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మరియు సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 2 టిఎంసి వాటర్ ను ముత్తారం (మంథని), కమాన్ పూర్, రామగిరి, మంథని మండలాలకు ఇచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అని, ఆరోగ్యశ్రీ,108,104, రైతు రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఇంజనీరింగ్ కళాశాల, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల వల్లే తాసిల్దార్ కార్యాలయం చుట్టూ జలమయం

**-ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**

రాష్ట్రంలో రెండు రోజులగా కురు స్తున్న భారీ వర్షాలకు కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం చూట్టూ జలమయంగా మారిందని చెరు వులు కుంటలు కబ్జా చేస్తు అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. సోమవారం కోరుట్లలో జలమయం అయినా ప్రాంతాలను కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ పక్షాన వివిధ సంఘాల నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం తహశీల్దార్ ఇట్యాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో ఆదర్శనగర్, ముత్యాల వాడ,అయిలాపూర్ రోడ్,తాళ్లచెరువు లోతట్టు ప్రాంతాలు ఇంక కొన్ని వార్డులు జలమయం అయ్యాయని పేర్కొన్నారు. వాగు పరివాహక ప్రాంతం చెరువులు కుంటలు బఫార్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు చేయడం కోరుట్లలో ఆనవాయితీగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో తీసుక వచ్చిన హైడ్రా తరహా చట్టాన్ని కోరుట్లలో కోడ్రా పేరిట చట్టాన్ని తెచ్చి అక్రమ నిర్మాణాలపై కొరడా జులుపించి ప్రభుత్వ స్థలాలను కాపాడలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం నాయకులు చింత భూమేశ్వర్, ఇట్యాల రాజేందర్, షాహేద్ మహ్మద్ షేక్, ఎలిశెట్టి గంగారెడ్డి, ఆలీ నవాబ్, శనిగారపు రాజేష్, సురేష్, ప్రసాద్, అఫీజ్ తదితరులు పాల్గొన్నారు.




# రోగులకు పండ్లు బ్రెడ్ లు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదినం సందర్భంగా పెద్దపల్లి సివిల్ హాస్పిటల్ లో పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు,పొల్సాని సంపత్ రావు,ఎర్రోళ్ల శ్రీకాంత్,కౌన్సెలర్ రాజాంమహంత కృష్ణ,ఉప్పు కిరణ్,పెంజర్ల రాకేష్,వేల్పుల రమేష్,కుక్క వంశీ,మామిడి ఉమేష్,సోడాబాబు, పిట్టల వినయ్,పడాల శ్రీనివాస్, పడల శ్రీధర్ ,పాగాల రాజు,గదాసి సతీష్,కాల్వల శ్రీనివాస్ రెడ్డి,బొడ్డుపల్లి కుమారస్వామి,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన.....

**- సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో.**

**సూర్య గంభీరావుపేట**



సూర్య ఎఫెక్ట్

ప్రబలుతున్న విష జ్వరాలు డెంగి డేంజర్... గంభీరావుపేటలో మూడు డెంగ్యూ కేసులు నమోదు.. మంచం పట్టిన రోగులు అనే శీర్షిక ఆదివారం సూర్య ప్రచురించగా ఎట్టకేలకు జిల్లా వైద్యాధికారులు స్పందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డిఎంహెచ్వో వసంతారావు జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి కేసులతోపాటు జ్వర పీడితుల డీటెయిల్స్, ప్రసవాల డీటెయిల్స్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజర్ రిజిస్టర్ తనిఖీ చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. సి హెచ్ సి సూపరిండెంట్ సృజన్, వైద్యాధికారులు సుష్మ సింధుజ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు

**-అధ్యక్షుడు గా జీఎం సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %ः% గేమ్స్ అసోసియేషన్ 2024-25 సంవత్సరానికి సంబంధించి వివిధ క్రీడా పోటీలు నిర్వహించడానికి నూతన కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నిర్వాహక కమిటీ అధ్యక్షుడిగా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఉపాధ్యక్షుడిగా ఎస్వోటు జీఎం గుంజపడుగు.రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్ గా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శిగా సీనియర్ పీఓ వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పర్సా శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ గా కె.వి.నరసింహారెడ్డి కొనసాగనున్నారు. వివిధ క్రీడలకు కెప్టెన్ల నియామకంలో భాగంగా జనరల్ కెప్టెన్ గా కె.ఎల్.ఎన్.వి.ప్రసాద్, ఫుట్ బాల్ కెప్టెన్ గా గడ్డం రమేష్, హాకీ కెప్టెన్ గా బి. సదానందం, అథ్లెటిక్స్ కెప్టెన్ గా అగ్గి నాగరాజు, వాలీబాల్ కెప్టెన్ గా ఎన్.వి.రాజు, కబడ్డీ కెప్టెన్ గా జె.అంజయ్య, బాస్కెట్ బాల్ కెప్టెన్ గా ఎం.రాజేందర్, బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ గా ఏ.లక్ష్మయ్య, క్రికెట్ కెప్టెన్ గా వి.సంపత్ కుమార్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ కెప్టెన్ గా ఎం.డి.హాఫీజుద్దీన్, లాంగ్ టెన్నిస్ కెప్టెన్ గా వి.సి.హెచ్. రెడ్డి, టేబుల్ టెన్నిస్ కెప్టెన్ గా ఏ.శివ ప్రతాప్, క్యారమ్స్ కెప్టెన్ గా డి.శ్రీనివాస్, చెస్ కెప్టెన్ గా బి.శంకర్, స్విమ్మింగ్ కెప్టెన్ గా బి.రాయమల్లు, కల్చరల్ ఈవెంట్స్ కెప్టెన్ గా కె.రాధాకృష్ణ, షటిల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ గా వేముల వీరేందర్, మహిళల క్రీడా విభాగం ప్రతినిధిగా బి.మమత ను నియమించారు.